వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 21, డిసెంబర్ 2025 | 16 పేజీలు




# 22న ప్రయోగాత్మకంగా మాక్ ఎక్సర్‌సైజ్

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వాటిని సమర్థవంతంగా ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై ఈనెల 22వ తేదీన జిల్లాలో

16లో...



# నిషేధం.. నిశ్శబ్దం

**నగరమే అడ్డాగా..**

ప్రభుత్వం నిషేధించిన గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలు నగరంలో విచ్చలవిడిగా విక్రయాల జరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం, అధికారులు ఎన్ని ప్రణాళికలు చేసి దాడులు చేసినా నివారించలేక పోతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. పోలీసుల కళ్ళు కప్పి గుట్కా గంజాయి వ్యాపారస్తులు రవాణా చేస్తున్నారనే చర్చలు ఉన్నాయి. పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తున్న వారిని వదిలిపెట్టి చిరు వ్యాపారాలను మాత్రమే పట్టుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల టాస్క్ ఫోర్స్ పోలీసులు నిషేధిత మత్తు పదార్థాల విక్రయ దారులను పట్టుకున్న సందర్భాలను

**వరంగల్ క్రైం డిసెంబర్ 20 ప్రభాతవార్త : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిషేధిత గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలపై ఎంత ఉక్కు పాదం మోపుతున్నా క్రయ విక్రయాలు కొనసాగుతూనే ఉన్నాయి. టాస్క్ ఫోర్స్ విజిలెన్స్ పోలీసులు పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నా మహానగరంలో మత్తు పదార్థాల రవాణా జరుగు తూనే ఉన్నాయి. పోలీసుల వ్యూహాలకు చీకటి వ్యాపారస్తులు ప్రతి వ్యూహాలు రచించి కోట్ల రూపా యల రవాణా సాగిస్తూనే ఉన్నారు. ఎంతమందిపై కేసులు నమోదు చేసినా పోలీసుల కళ్ళు కప్పి మత్తు పదార్థాలు నగరంలోకి దిగుమతి అవుతూనే ఉన్నాయి. నగరం నడి బొడ్డున ప్రముఖ కాంప్లెక్స్ లు కేంద్రంగా నిషేధిత మత్తు పదార్థాల నిలువలు కొనసాగుతూనే ఉన్నాయి. మత్తు పదార్థాల ఉచ్చులో యువ సమాజం చిక్కుకుని ఆగం అవుతూనే ఉన్నారు.**

2 లో..

- గ్రేటర్ వరంగల్ కేంద్రంగా మత్తు పదార్థాల రవాణా..
- పోలీసుల కళ్ళుకప్పి కొనసాగిస్తున్న చీకటి వ్యాపారం..
- ఎంత కట్టడి చేసినా ఆగని గంజాయి డ్రగ్స్ విక్రయాలు..
- రోడ్డున పడుతున్న గంజాయి డ్రగ్స్ బాధిత కుటుంబాలు..
- చీకటి వ్యాపారంలో చేతులు మారుతున్న కోట్ల రూపాయలు..




2 లో..

# నూతన సర్పంచ్‌లకు.. సమస్యల స్వాగతం

- -సొంత మానిఫెస్టోను అమలు చేస్తారా.....!?
- -రేపే గ్రామ పాలకుల ప్రమాణ స్వీకారం..
- -రెండేళ్ల నిరుత్సాహానికి తెరపడిన వేళ..
- -కోతుల బెడదే గ్రామ పాలకులకు ప్రధాన సమస్య..!
- -ఇచ్చిన హామీలు నెరవేరుస్తారా లేదా అనే సందేహంలో ప్రజానీకం

**రేగొండ, డిసెంబర్ 20, ప్రభాతవార్త**

రెండేళ్లుగా ఎప్పుడు ఎప్పుడు అని ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు మూడు విడతల్లో పూర్తయ్యాయి. స్థానిక ఫైట్ ముమ్మారంగ జరిగిన ఎక్కువ గ్రామాల్లో కాంగ్రెస్, కాంగ్రెస్ రెబల్స్ గెలుపొందగా కొన్నిచోట్ల మాత్రమే బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. రేగొండ మండలంలో ఒకటి, గోరుకొత్తపల్లి మండలంలో ఒకటి బిజెపి సర్పంచ్ స్థానాన్ని కైవాసం చేసుకుంది. కాగా గ్రామాల్లో




2 లో..

# ఐనవోలు జాతర ఏర్పాట్లపై మంత్రి కొండా సమీక్ష

- జాతరను ప్రశాంతంగా, విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో తగిన ఏర్పాట్లు
- జనవరి 13 నుండి ఐనవోలు జాతర ప్రారంభం

**హనుమకొండబ్యూరో: 20 డిసెంబర్ (ప్రభాతవార్త)**

ఐనవోలు శ్రీ మల్లికార్జునస్వామి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు, శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు లో ఈ నెల 13వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఐనవోలు జాతర ఏర్పాట్లపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, ఆలయ కమిటీ ప్రతినిధులతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో దేవాదాయ, రెవెన్యూ, పోలీస్, ఆర్ అండ్ బీ, ఆర్టీసీ, పంచాయతీ రాజ్, విద్యుత్, కుడా,

## నిషేధం.. నిశ్శబ్దం

**(మొదటి పేజీ తరువాయి..)**

చూస్తుంటే నగరంలో గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా నడుస్తుందనే వాధనకు బలం చేకూరుతుంది.

**ఉమ్మడి జిల్లాకు రావణా..**

గ్రేటర్ వరంగల్ మహానగరం కేంద్రంగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలు ఎగుమతి చేస్తున్నారన్న అనుమానాలు నగరవాసుల్లో వెల్లువెత్తుతున్నాయి. నగరాన్ని పోలీస్ శాఖ ఎంత కట్టడి చేసినా చీకటి వ్యాపారం నగరంలోకి ఎలా వస్తుందన్న అనుమానాలు లేకపోలేదు. చిరు వ్యాపారులను పట్టుకొని బడా వ్యాపారాలపై దృష్టి సారిస్త లేరన్న ఆరోపణలు ఉన్నాయి. మత్తు పదార్థాలు నగరంలోకి వచ్చాక పట్టుకునే దానికంటే రాకుండా కట్టడం చేయడం సమాజానికి మేలన్న సలహాలు ఇస్తున్నారు. మత్తు పదార్థాల కట్టడికి ప్రభుత్వ అధికారులతో పాటు సమాజం సంయుక్తంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని సామాజికవేత్తలు మేధావులు చెబుతున్నారు.

## నూతన సర్పంచులకు సమస్యల స్వాగతం..

**(మొదటి పేజీ తరువాయి..)**

పాలకవర్గాలు రేపు ప్రమాణ స్వీకారం చేయనున్నాయి. ప్రమాణ స్వీకారం చేయబోతున్న సర్పంచ్‌లకు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. రెండేళ్లుగా సర్పంచులు లేకపోవడంతో గ్రామాల్లో అనేక సమస్యలు పేర్కొపోయాయి. స్థానిక ఎన్నికల జరగకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నిధులను విడుదల చేయలేదు. గ్రామాల్లో నిధులు లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో ఒక పని కూడా ముట్టుకోలేదు. దీంతో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి. రేగొండ మండలంలో 23 గ్రామపంచాయతీలు, గోరి కొత్తపల్లి మండలంలో 16 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఒకటి రెండు గ్రామపంచాయతీలో పూర్తిస్థాయి సిసి రోడ్లు ఉన్నప్పటికీ సైడ్ డ్రైనేజీ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాల్లో సిసి రోడ్డు లేక ప్రజలు అనేక కష్టాలు పడుతున్నారు. వీధిలైట్లు కూడా సరిగా వెలగకపోవడంతో గ్రామాలన్నీ చీకటి మయంగా మారాయి. వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. కోతుల బెడద చెప్పక్కర్లేదు. కొన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీలకు ప్రత్యేక ట్రాక్టర్లు ఏర్పాటు చేసి చెత్త సేకరణ చేయాల్సిన అవసరం ఉన్న అధికారుల నిరక్ష్యం మూలంగా ఎక్కడి చెత్త అక్కడే ఉంది. సరైన ప్రణాళిక లేక గ్రామాల్లో రోడ్లకు ఇరువైపులా చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు పెరిగిపోతున్నాయి. కొన్ని గ్రామాల్లో సైడ్ డ్రైనేజీలు ఉన్న వాటిలో చెత్త చెదారం పేరుకుపోయి కంపు కొడుతున్నాయి. గ్రామాల్లోని కొన్ని కాలనీలలో పాత చేతి పంపులు మరమ్మత్తులు నోచుకోకపోవడంతో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంకా అనేక సమస్యలు సర్పంచ్లకు స్వాగతం పలుకుతున్న వీటన్నిటికీ సరైన ప్రణాళిక ఏర్పరచుకొని పనులు చేస్తారా లేదా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. సొంత మేనిఫెస్టోను అమలు చేస్తారా...!? స్థానిక ఎన్నికల్లో కొంతమంది సర్పంచ్ అభ్యర్థులు తమ సొంత మానిఫెస్టోను అమలు చేస్తామని హామీలు ఇచ్చారు. ప్రస్తుతం గెలుపొందిన సర్పంచులు తమ సొంత మానిఫెస్టోలో ఉన్న హామీలను అమలు చేస్తారా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. కొందరు వ్యవసాయ భూముల వద్దకు రోడ్లు వేపిస్తామని, మరికొందరు కోతుల బెడద లేకుండా చూస్తామని హామీలు ఇచ్చారు.

పాలకవర్గం కొలువుదీరిన వెంటనే ప్రజలు ఈ హామీలను నెరవేర్చాలని అడిగేందుకు సిద్ధమవుతున్నారు. కొంతమంది గెలుపొందిన సర్పంచులు తమ మానిఫెస్టోలో ఆడపిల్ల పుడితే రెండు వేల రూపాయలు, ఆడపిల్ల పెళ్లి అయితే ఐదువేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో ఏ సమస్య అయినా ముందుండి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీలు ఇచ్చారు. గ్రామాల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తామని కొంతమంది హామీ ఇచ్చారు. బొడ్రాయి ఏర్పాటు చేస్తామని, పోచమ్మ, పెద్దమ్మతల్లి ఆలయాలను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లోని సమస్యలతో పాటు, సొంత మానిఫెస్టో అమలు నూతన సర్పంచులకు సవాల్‌గా మారింది. నూతన సర్పంచులు ఎలా హామీలు అమలు చేస్తారో వేచి చూడాల్సిందే అంటున్నారు గ్రామాల్లోని ప్రజలు.

## రోడ్డు భద్రత సామాజిక బాధ్యత

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త**

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు2026 పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు, రవాణా, ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, లా అండ్ ఆర్డర్ ఏడీజీ మహేష్ ఎం భగవత్, జాతీయ రహదారుల, ఆర్టీసీ, పోలీస్, వైద్య ఆరోగ్య శాఖా అధికారులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం శనివారం నిర్వహించగా, జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఓ ఎస్ డి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలసి పాల్గొన్నారు.భద్రత మాసోత్సవాలపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి.బిసి సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్.బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేవారని,గత ఏడాది నుంచి మాసోత్సవాలు చేపడుతున్నామని తెలిపారు.రాష్ట్రంలో గత ఏడాది 7,949 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారని తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలపై ఈ నెల ఆఖరులోగా జిల్లా స్థాయిలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించాలని, కార్యక్రమం నిర్వహణ పై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు.నేషనల్ హై వే, ఆర్ అండ్ బీ, పీఆర్, పోలీస్, రవాణా శాఖా అధికారులు సంయుక్తంగా జిల్లాలోని బ్లాక్ స్పాట్లను గుర్తించాలని సూచించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.భద్రత మాసోత్సవాలపై విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీసీ, ఎన్ఎస్ఎస్, స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని, నెల రోజులపాటు ట్రాఫిక్ వాలంటీర్లను నియమించాలని సూచించారు. అనంతరం వారిని అభినందిస్తూ సర్టిఫికెట్ అందించాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు దగ్గరలోని ఆసుపత్రిలో వైద్యం అందించాలని సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసిందని, రోడ్డు ప్రమాద బాధితుల వైద్యానికి కేంద్ర ప్రభుత్వం



ఆర్థిక సహాయం అందిస్తుందని, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన వారికి పారితోషికం ఇస్తుందని చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. రోడ్డు భద్రత నియమాలు అందరూ పాటించాలి.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులతో మాట్లాడుతూ, జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లాలో రహదారి భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహించుటకు,ఆయా విద్య సంస్థల్లో విద్యార్థులకు వ్యాస రచన, డ్రాయింగ్ ఇతర పోటీలు నిర్వహించుటకు, నేషనల్ హై వే, ఆర్అండ్ బీ, పీఆర్, పోలీస్, రవాణా శాఖా అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి, ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రవాణా శాఖా అధికారి శ్రీనివాస్, డిఈఓ సిద్ధార్థ రెడ్డి, నేషనల్ హై వే డిఈ కుమార స్వామి, పీఆర్ ఈఈ అజయ్ కుమార్, ఆర్అండ్ బీ ఈఈ శ్యామ్ సింగ్, మున్సిపల్ కమిషనర్ సంపత్, తదితరులు పాల్గొన్నారు. యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి.బిసి సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్.బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేవారని, గత ఏడాది నుంచి మాసోత్సవాలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో గత ఏడాది 7,949 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారని తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలపై ఈ నెల ఆఖరులోగా జిల్లా స్థాయిలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించాలని, కార్యక్రమం నిర్వహణ పై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు.నేషనల్ హై వే, ఆర్ అండ్ బీ, పీఆర్, పోలీస్, రవాణా శాఖా అధికారులు సంయుక్తంగా జిల్లాలోని బ్లాక్ స్పాట్లను గుర్తించాలని సూచించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భద్రత మాసోత్స వాలపై

**రోడ్డు భద్రత నియమాలు అందరూ పాటించాలి**

**రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్**

**జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు 2026 పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీసీ, ఎన్ఎస్ఎస్, స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని, నెల రోజులపాటు ట్రాఫిక్ వాలంటీర్లను నియమించాలని సూచించారు. అనంతరం వారిని అభినందిస్తూ సర్టిఫికెట్ అందించాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు దగ్గరలోని ఆసుపత్రిలో వైద్యం అందించాలని సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసిందని, రోడ్డు ప్రమాద బాధితుల వైద్యానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన వారికి పారితోషికం ఇస్తుందని చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. రోడ్డు భద్రత నియమాలు అందరూ పాటించాలి.

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులతో మాట్లాడుతూ, జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లాలో రహదారి భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహించుటకు,ఆయా విద్య సంస్థల్లో విద్యార్థులకు వ్యాస రచన, డ్రాయింగ్ ఇతర పోటీలు నిర్వహించుటకు, నేషనల్ హై వే, ఆర్అండ్ బీ, పీఆర్, పోలీస్, రవాణా శాఖా అధి కారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి, ప్రణా ళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశిం చారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రవాణా శాఖా అధికారి శ్రీనివాస్, డిఈఓ సిద్ధార్థ రెడ్డి, నేషనల్ హై వే డిఈ కుమార స్వామి, పీఆర్ ఈఈ అజయ్ కుమార్, ఆర్అండ్ బీ ఈఈ శ్యామ్ సింగ్, మున్సిపల్ కమిషనర్ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## ఐనవోలు జాతర ఏర్పాట్లపై మంత్రి కొండా సమీక్ష

**(మొదటి పేజీ తరువాయి..)**

మున్సిపల్, మిషన్ భగీరథ, ఇతర అధికారులతో ఆయా శాఖల ఆధ్వర్యంలోవైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నిర్వహణ, పార్కింగ్, భద్రత వంటి జాతరలో ఏర్పాట్లు, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు లు సమీక్షి ంచారు.

ఈ సందర్భంగా రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఐనవోలు జాతర నేపథ్యంలో ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించాలన్నారు. బస్టాండ్ ఏర్పాటు చేసే చోట భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్ళు ఏర్పాటు చేయాలన్నారు. అక్కడ కూడా భక్తుల కోసం తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. జాతరలో పారిశుధ్య నిర్వహణ ఎంతో ముఖ్యమని పంచాయతీ అధికారులు తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. అవసరమైతే పక్కన ఉన్న గ్రామ పంచాయతీలకు సంబంధించిన సిబ్బందిని పారిశుధ్య నిర్వహణకు కేటాయించాలని సూచించారు. జాతరలో ఇరవై నాలుగు గంటలు విద్యుత్ అంతరాయం లేకుండా ఏ చిన్న సమస్య లేకుండా విద్యుత్ శాఖ అధికారులు చూసుకోవాలన్నారు. జాతరకు చిన్నపిల్లల కొరకు అంగన్వాడీ కేంద్రాలలో అందించే బాలామృతం పౌష్టికాహారాన్ని ఇచ్చేలా ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తుల ఆరోగ్య సంరక్షణ కు జాతర ప్రాంగణంలో వైద్య సదుపాయాలు కల్పించాలని అన్నారు. జాతర లో 108 వాహనాలు అందుబాటులో ఉంచాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ప్రజలు అవగాహన కల్పించేలా కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. జాతరలో మహిళా సంఘాలకు స్టాల్స్ ఏర్పాటు చేయించాలని అన్నారు. మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని, అందులో మహిళలకు ప్రత్యేకంగా టాయిలెట్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రులు కూడా స్వచ్ఛందంగా వైద్య సేవలు అందించే విధంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులు తగినన్ని ఏర్పాటు చేయాలన్నారు. అదనంగా బస్సుల ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఐనవోలు జాతర నుండి భక్తులు కొమురవెల్లి, మేడారం కు వెళ్లే అవకాశాలు ఉంటుందని, అందుకు తగినవిధంగా బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. భక్తులు ఇబ్బందులు పడకుండా సరైన పార్కింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తులకు తగిన ముందస్తు జాగ్రత్తలు తెలియజేయాలన్నారు. జాతరలో అనుమానితులు, దొంగతనాలు జరగకుండా పోలీసుల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అధిక సంఖ్యలో భక్తులు జాతరకు వస్తారని, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. జాతర ఏర్పాట్లలో సంబంధిత శాఖల పనితీరును బట్టి ప్రోత్సహకాలతో ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. మహిళలు జాతరలో పాల్గొంటారని, వారి భద్రత నిమిత్తం మహిళా పోలీసు సిబ్బందిని పోలీస్ శాఖ కేటాయించాలన్నారు. జాతర సమీపిస్తున్న దృష్ట్యా రోడ్ల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలన్నారు. రోడ్లకు ఇరువైపులా ఇబ్బంది లేకుండా సైడ్ బర్మ్ లతో నింపాలన్నారు. ఆర్ అండ్ బీ, పోలీస్ శాఖలు సమన్వయంతో జాతరలో బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జాతర విధులను నిర్వర్తించేందుకు ఒక వాట్సాప్ గ్రూప్ ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జాతర విధుల్లో ఉన్న వారిని మానిటరింగ్ చేసే అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జాతరలో ఏ చిన్న సంఘటన జరగకుండా చూసుకోవాలని అన్నారు. ఐనవోలు జాతరను ప్రశాంతంగా నిర్వహించే విధంగా వివిధ శాఖలు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. జాతర ఏర్పాట్లు బాగుండాలని అన్నారు. సమ్మక్క జాతర ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందబోతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో అక్కడ అభివృద్ధి పనుల ఏర్పాట్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని జోగులాంబ, కొండగట్టు, కీసర, ఇతర చారిత్రక దేవాలయాలను ప్రభుత్వం అభివృద్ధి చేసేందుకు తగిన ప్రతిపాదనలు తయారు చేస్తుందన్నారు. ఐనవోలు జాతర ఏర్పాట్లను చాలెంజ్ గా తీసుకొని అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు మాట్లాడుతూ ఐనవోలు జాతరలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. విఐపి దర్శనం కోసం సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. విఐపి దర్శనం కోసం రుసుమ చెల్లించిన వారికి టోకెన్లు ఇవ్వాలని సూచించారు. జాతర లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, మహిళా పోలీస్ సిబ్బందిని ఎక్కువ గా కేటాయించాలని పేర్కొన్నారు. జాతరకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. జాతర బందోబస్త్ లో పోలీస్ శాఖ అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జాతరలో మెరుగైన సౌకర్యాలను వివిధ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. వివిధ శాఖలు ఏర్పాట్లు పూర్తిచేసే విధంగా చర్యలు చేపడతామన్నారు. జాతర ఏర్పాట్లను పర్యవేక్షిస్తానని కలెక్టర్ పేర్కొన్నారు. గత జాతర ఏర్పాట్లను గురించి సమీక్ష చేసి ఈ జాతర నిర్వహణలో పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ జాతర లో పది వాటర్ ట్యాంకర్లను జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తామని, డంపర్ బిన్లను ఏర్పాటు చేసి పారిశుధ్య నిర్వహణ చేపడుతామన్నారు. సమీకక్షా సమావేశం అనంతరం జాతర ఉత్సవాల పోస్టర్లను మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు, కలెక్టర్ స్నేహ శబరీష్, ఆలయ కమిటీ ప్రతినిధులు ఆవిష్కరించారు.

## ప్రతిభ ప్రదర్శనలో జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థులు

**బచ్చన్నపేట, డిసెంబరు 20 (ప్రభాతవార్త) :**
బచ్చన్నపేట మండలకేంద్రంలో నిర్వహించిన గణిత ప్రతిభా పోటీల్లో జెడిపిహెచ్ఎస్ పదమటికేశ్వాపూర్ పాఠశాల విద్యార్థులు తమ అసాధారణ



ప్రతిభతో ఘన విజయాన్ని సాధించారు. ఈ పోటీల్లో 10వ తరగతి విద్యార్థి ఎస్. మణికాంత్ ప్రథమస్థానం అదే తరగతికి చెందిన బి. నవనీత ద్వితీయ స్థానం కైవసం చేసుకొని పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. మండలస్థాయిలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించిన వీరు జిల్లాస్థాయి గణిత ప్రతిభా పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థుల ఈ అపూర్వ విజయం పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచిందని, ప్రభుత్వ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు జాటోతు విజయ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

## ఓడినా ప్రజాసేవలోనే కొనసాగుతా...

**- ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు**

**- బీఆర్ఎస్ నాయకురాలు ఎండి.తాజు రంజాన్**

**రఘునాథపల్లి, డిసెంబరు 20 (ప్రభాతవార్త) :**
సర్పంచ్ ఎన్నికల్లో రఘునాథపల్లి మండలం గబ్బెట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేసి ఓడినప్పటికీ ప్రజా సేవలోని కొనసాగుతానని, గెలుపు ఓటములు సహజమేనని బీఆర్ఎస్ నాయకురాలు ఎండి. తాజు రంజాన్



అన్నారు. బీఆర్ఎస్‌లో కొన్నేళ్లుగా పనిచేయడం జరిగిందని, ప్రస్తుతం సర్పంచ్ ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ బాధపడడం లేదని గెలుపు, ఓటములు సహజమేనని, ఓడించిన ప్రజలే మరోసారి గెలిపించడం జరుగుతుందని ధీమా వ్యక్తంచేశారు. గెలుపు, ఓటములు ప్రజాస్వామ్యంలో సహజమని, సర్పంచ్ ఎన్నికల్లో ఓటర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నికలు ముగిశాయని, ఇకపై ప్రజల సమస్యల పరిష్కారం, ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గెలిచిన వారు బాధ్యతాయుతంగా, ఓడిన వారు ధైర్యంగా ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.

## రాష్ట్ర విద్యామహాసభ పోస్టర్ ఆవిష్కరణ

**నర్మెట, డిసెంబరు 20 (ప్రభాతవార్త) :**
జనగామలో ఈనెల 28 29న ఏర్పాటు చేసిన టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర విద్యామహాసభను విజయవంతం చేయాలని ఎంఈఓ మడిపల్లి ఐలయ్య అన్నారు. హనుమంతపురం ఉన్నత పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘం నాయకులతో కలిసి వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కీర్తి రమేష్, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు కే.నాగయ్య, కార్యదర్శి బి.ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.




## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

**నర్మెట, డిసెంబరు 20 (ప్రభాతవార్త) :**
నర్మెట మండలకేంద్రానికి చెందిన బూస ఐలయ్య శనివారం మృతి చెందాడు. కాగా, నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ సర్పంచి గోపగోని శ్రీధర్



గౌడ్ పార్టీ శ్రేణులతో కలిసి వెళ్లి మృతుడి కుటుంబానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మృతుని కుటుంబానికి రూ.10వేలు ఆర్థికసహాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం శ్రీధర్, ఉపసర్పంచ్ కొలిపాక స్వామి, చేర్యాల మార్కెట్ డైరెక్టర్ అంజయ్య, వార్డు సభ్యులు కొలిపాక యాదగిరి, పాతూరు ప్రశాంత్, నాయకులు రామకృష్ణ, చంద్రయ్య, శివరాత్రి మహేష్, గొట్టె రాజశేఖర్, గుర్రాల దయాకర్‌రెడ్డి, తప్పుదు మహేష్, మేడుదుల రాజు, నక్కల భీముడు, కొప్పుల గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో పిల్లల్లో ఆరోగ్యం

**నర్మెట, డిసెంబరు 20 (ప్రభాతవార్త) :**
పౌష్టికాహారంతో పిల్లలు వయసుకు తగిన శారీరక, మానసిక ఎదుగుదల



ఉంటుందని ప్రధానోపాధ్యాయుడు మెరుగు రామరాజు అన్నారు. బొమ్మకూరు మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన పోషకాహార వారోత్సవంలో అంగన్వాడీ టీచర్ నాగమణి అవగాహన కల్పించారు. కూరగాయలు గుడ్లు, పప్పులు, పండ్లు పాలు ఎక్కువగా తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులు తాము తయారు చేసిన పోషక విలువల వంటకాలను పాఠశాలలో ప్రదర్శించి పిల్లలకు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు అంకం రాజ కిరణ్, విద్యార్థుల తల్లులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఎగ్జిబిషన్లో స్టేట్ లెవెల్ లోపసర విద్యార్థి

**గోవిందరావుపేట (ప్రభాతవా**
సైన్స్ ఎగ్జిబిషన్లో పసర విద్యార్థి తయారు చేసిన పరికరానికి స్టేట్ లెవల్లో ఎన్నికైన ఏలేటి మనిషిరెడ్డి.గోవిందరావుపేట మండలం పసర గ్రామంలో ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న ఏలేటి మనీశ్వర్ రెడ్డి తండ్రి తిరుపతిరెడ్డి కుమారుడు తయారుచేసిన గ్రాస్ కట్టర్ అనే మిషన్ మాకి సైన్స్ ఎగ్జిబిట్ స్టేట్ లెవల్ కు ఎంపిక కావడం జరిగింది. స్టేట్ లెవెల్ లో ఎంపికైన మనిషివ రెడ్డి నీ శనివారం నాడు పసర ప్రజా పరిషత్ పాఠశాల నందు ఉపాధ్యాయులందరూ అభినందనలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.




## నేరాలు-దారుణాలు

## రాష్ట్ర విశ్వవిద్యాలయ విద్యార్థుల సమ్మేళనం విజయవంతం చేద్దాం

**- ప్రతీ విశ్వవిద్యాలయానికి వేయికోట్లు కేటాయించాలి**

**- ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు**

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 20 (ప్రభాతవార్త) :**
కాకతీయ విశ్వవిద్యాలయంలో ఈ నెల 22, 23వ తేదీలలో ఎబివిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయ విద్యార్థుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు విద్యార్థిలోకానికి పిలుపునిచ్చారు. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు కాకతీయ విశ్వవిద్యాలయంలోని ఆడిటోరియం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర




ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. ఎబివిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశ్వవిద్యాలయ విద్యార్థుల సమ్మేళనానికి రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల నుండి దాదాపు వేయి మంది విద్యార్థులు ఈ సమ్మేళనంలో పాల్గొంటారని తెలిపారు. రెండు రోజులపాటు జరిగే ఈ సభల్లో జాతీయ విద్యావిధానంలో వస్తున్న మార్పులపై అవగాహన పెంపొందించడంతోపాటు రాష్ట్రంలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ విద్యార్థి, నిరుద్యోగ వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వ దమనకాండను విద్యార్థి లోకానికి తెలియపరుస్తుమన్నారు. అదే విధంగా దేశంలో, ప్రపంచంలో నెలకొన్న అనేక సామాజిక సమస్యలపట్ల గ్రూప్‌ల వారిగా విద్యార్థులతో చర్చల్లో పాల్గొని అవగాహన కల్పించి విద్యార్థి లోకాన్ని చైతన్యవంతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలక్రిష్ణ రెడ్డి, గౌరవ అతిథిగా కే.యూ వీ.సీ కర్నాటి ప్రతాప్ రెడ్డి, ఎబివిపి అఖిల భారత సహ సంఘటన మంత్రి బాలక్రిష్ణ జీ, తెలంగాణ ప్రాంత ప్రముఖ్ డాక్టర్ మాసాడి బాబురావు, క్షేత్ర సంఘటన కార్యదర్శి చిరిగె శివకుమార్ లు పాల్గొంటారని తెలిపారు.

– ప్రతి విశ్వవిద్యాలయానికి వేయి కోట్లు కేటాయించాలి..:

తెలంగాణలో ప్రతిష్ఠాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధి కి రాష్ట్ర ప్రభుత్వం 1000కోట్లు కేటాయించాడాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కాకతీయ యూనివర్సిటీతో పాటు మిగిలిన అన్ని సంప్రదాయా యూనివర్సిటీల్లో బడుగు, బలహీన, అణగారిన విద్యార్థులే విద్యను అభ్యసిస్తున్నారు కానీ ఆ యూనివర్సిటీ ల్లో మౌళిక వసతులు కరువై విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతి విశ్వవిద్యాలయానికి 1000కోట్లు కేటాయించి యూనివర్సిటీలను అభివృద్ధి పరచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే కాలంలో ఎబివిపి ఆధ్వర్యంలో విద్యార్థి ఉద్యమాలు నిర్వహించి ప్రభుత్వానికి తగిన బుద్ది చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కే.యూ ఎబివిపి అధ్యక్షులు ఉబ్బటి హరికృష్ణ, కార్యదర్శి జ్ఞానేశ్వర్, పూర్వ రాష్ట్ర కార్యదర్శి అంబాల కిరణ్, వరంగల్ మహా నగర ఉపాధ్యక్షులు డాక్టర్ ఆగపాటి రాజ్ కుమార్, మహిళా విభాగం అధ్యక్షురాలు సరయు, కార్యదర్శి వీక్షిత, ధనలక్ష్మీ, సాయి, అఖిల్, క్రాంతి వినయ్, తదితరులు పాల్గొన్నారు.




# గణితమే అన్ని శాస్త్రాలకు మూలం

**-కాటారం మండల విద్యాధికారిణీ శ్రీదేవి**
**-గణిత ప్రతిభా పరీక్షలో మెరిసిన విద్యార్థులు**
**-ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందనల వెల్లువ**

కాటారం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

గణితమే అన్ని శాస్త్రాలకు మూలం అని కాటారం మండల విద్యాధికారిణీ శ్రీదేవి అన్నారు. శనివారం కాటారం మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో టిఎంఎఫ్ కాటారం మండల శాఖ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యయులు సామలింగం అధ్యక్షతన మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్షను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి కాటారం మండల విద్యాశాఖాధికారిణీ శ్రీదేవి ముఖ్య అథిదిగా విచ్చేసి గణిత శాస్త్రమే అన్నింటికి మూలం అని, గణితంతో ప్రతిభను చాటిన విద్యార్థులందరూ భవిష్యత్‌లో మంచి శాస్త్రవేత్తలుగా ఎదగాలని అభిలాషించారు. కాటారం జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు సోమలింగం మాట్లాడుతూ..పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ ప్రతిభా పరీక్షలో బా కేటగిరి విభాగంలో ప్రథమస్థానం



అడువాల పావని (జడ్పీహెచ్ఎస్-కాటారం), ద్వితీయ జె.ప్రజ్వల్ తేజ్(జడ్పీహెచ్ఎస్ దేవరాంపల్లి), తృతీయ స్థానం బి. సుశ్మిత (జడ్పీహెచ్ఎస్ కాటారం), రెసిడెన్సియల్ స్కూల్స్ విభాగంలో ప్రథమస్థానం డి. సందీప్ (గిరిజన గురుకులం బాలురు కాటారం), ద్వితీయ స్థానం ఎం.దిలీప్ (గిరిజన గురుకులం బాలురు కాటారం), తృతీయ స్థానం పి.హిమ బిందు (సోషల్ వేల్ఫేర్ బాలికలు దామెరకుంట) నిలిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎంఎఫ్ జిల్లా అధ్యక్షులు క్యాతం శ్రీధర్, టీఎంఎఫ్ మండల అధ్యక్షులు పవన్ కుమార్, కవిత, రవిందర్, వెంకటనర్సమ్మ, మండల గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దళిత యువతి అత్యాచారం నిందితులను కఠినంగా శిక్షించాలి

**-కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ డిమాండ్**

కాటారం, డిసెంబర్ 20, ప్రభాతవార్త



మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట మండలం వేముల గ్రామంలో ఈనెల 17న రాత్రి దళిత యువతి ప్రవళిక(22)ను ఎత్తుకెళ్లి అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ డిమాండ్ చేశారు. శనివారం మహేందర్ మాట్లాడుతూ..మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ముగిసిన తర్వాత వేముల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ర్యాలీ సందర్భంగా ఆ ర్యాలీలో పాల్గొన్న దళిత యువతి ప్రవళిక(21)ను ర్యాలీ నుండి ప్రవళికను ఆధిపత్య కులానికి చెందిన విష్ణు అనే వ్యక్తి అతని స్నేహితులు రైతు వేదిక పక్కన ఉన్న చెట్ల పొదల్లోకి లాక్కెళ్లి సామూహిక అత్యాచారం చేసి రక్తస్రావం అయి స్పృహ కోల్పోయిన ఆమెను హత్య చేశారనీ చెప్పారు. విష్ణు అతని స్నేహితులు ముగ్గురు పైన హత్య కేసు ,అత్యాచారం కేసుతో పాటు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేయకుండా పోస్టుమార్టం రిపోర్ట్ తర్వాత కేసు నమోదు చేస్తామని చెప్పడం, కేసును పక్కదారి పట్టించడమేనని చెప్పారు. అధికార పార్టీ నాయకులు వారి కార్యకర్తలను కాపాడడానికి, పోలీసులపై ఒత్తిడి తెచ్చి కేసు నమోదు కాకుండా చేస్తున్నారని విమర్శించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆ గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. బహిరంగ సభ జరుగుతున్న స్థలము నుంచి ఒక మహిళను కిడ్నాప్ చేసి ఇంత దారుణంగా అత్యాచారం చేసి హత్య చేస్తే, కేసు నమోదు చేయకుండా కాలయాపన చేయడం దుర్మార్గమని చెప్పారు. పోలీసులు ఎస్సీ,ఎస్టీ చట్టాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేసి నిందితులందరిని వెంటనే అరెస్టు చేయాలన్నారు. ప్రవళిక కుటుంబానికి 3ఎకరాల భూమి, ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, రూ.30లక్షల ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్లు మంజూరి చేయాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

## మాథ్స్ ఒలంపియాడ్ టెస్టులో పెద్దతుండ్ల విద్యార్థి ప్రతిభ

**-అభినందనలు తెలిపిన ఉపాధ్యాయులు**

మల్హార్‌రావు, డిసెంబర్ 20, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్ల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో శనివారం జరిగిన మండల స్థాయి మాథ్స్ ఒలంపియాడ్ టెస్టు జరగగా మండలంలోని వివిధ గ్రామాల జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో పెద్దతుండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు అంజి, రామ్ చరణ్, జస్వంత్ పాల్గొన్నారు. పోటీలలో అంజి మండల స్థాయిలో ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచారు. దీంతో జిల్లా స్థాయికి జరిగే పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి.తిరుపతి విద్యార్థులను, గైడ్ టీచర్ మానసను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సిహెచ్ శర్మ, ఎండి యాకూబ్ పాషా, ఐత మహేందర్, మందల సుజాత, చంద్ర ప్రకాష్, ఓఎస్ సందీప్, విద్యార్థులు పాల్గొన్నారు.



## చలికాలంలో ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-కాటారం పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక**
**-గూడురు, జాదరావుపేటలో ఉచిత వైద్య ఆరోగ్య శిభిరం**
**-శీతాకాల వ్యాధులపై గ్రామంలో ప్రజలకు అవగాహన**

కాటారం, డిసెంబర్ 20, ప్రభాతవార్త



కాటారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గూడూరు, జాదరావుపేటలో స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు శీతాకాలంలో వచ్చే వ్యాధుల గురించి, సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. శీతాకాలంలో వెచ్చని దుస్తులు ధరించాలని, షటర్లు, శాలువలు తలకు రుమాలు, వెచ్చటి వస్త్రాలు ధరించాలని అన్నారు. చలికాలంలో చలిలో తిరిగినప్పుడు జలుబు, దగ్గు, జ్వరము తరచుగా వస్తాయన్నారు. కాబట్టి ప్రజలు గోరువెచ్చని నీటిని తాగాలని, తినే ఆహార పదార్థాలు ఎప్పటికప్పుడు వేడి చేసుకున్న తినాలని, వృద్ధులు చలిలో తిరగరాదని, మాస్కులు ధరించాలన్నారు. జలుబు, దగ్గు, జలుబు ఉన్నట్లయితే వెంటనే ఆరోగ్య కార్యకర్తలను గాని ఆశ కార్యకర్తలను గాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాలని తెలియజేశారు. ఈ వైద్య ఆరోగ్య శిభిరంలో స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక, తిరుపతి రెడ్డి, మహిళా హెల్త్ అసిస్టెంట్ కే.శ్యామల, కార్యకర్తలు స్వరూప, వెంకటలక్ష్మి ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కూలిన చెక్ డ్యామ్‌ను పరిశీలించిన ఫోరెన్సిక్ బృందం

మల్హార్‌రావు, డిసెంబర్ 20, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్‌రావు మండలం పీవీనగర్ పెద్దపల్లి జిల్లా అడవి సోమనపల్లి గ్రామాల మధ్యన మానేరుపై నిర్మించిన చెక్ డ్యామ్ ఈనెల 17న కుంగి కూలిపోవడంపై అధికార, ప్రతిపక్షాల మధ్యన తీవ్ర విమర్శలకు దారితీసింది. దీంతో చెక్ డాం కూలిన సంఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ సంఘటనపై నీటిపారుదల శాఖ అధికారులు గుర్తుతెలియని వ్యక్తులు బాంబులు పెట్టి ధ్వంసం చేశారని అనుమానంతో కొయ్యూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. దీంతో ఏదైనా కుట్ర కోణం ఉందా అనే కోణంలో శనివారం రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ లాబరేటరీ బృందం, క్లూస్ టీం సంఘటన స్థలానికి చేరుకొని సంఘటన జరిగిన తీరు పరిశీలించి, ఆధారాలు సేకరించారు. వారి వెంట కాటారం డిఎస్పీ ఎ.సూర్య నారాయణ, కొయ్యూరు ఎస్ఐలు వడ్లకొండ నరేష్, సి.రాజన్ కుమార్, మహాదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్ తదితరులు ఉన్నారు. పూర్తి విచారణ అనంతరం ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని అధికారులు తెలిపారు.

## వరదలు, పారిశ్రామిక ప్రమాదాలపై ముందస్తు సన్నద్ధత

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**
**-రేపు మోరంచపల్లిలో విపత్తు నిర్వహణపై మాక్ డ్రిల్**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



వరదలు, పారిశ్రామిక ప్రమాదాలపై రేపు సోమవారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో మోరంచపల్లిలో నిర్వహించనున్న మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ మాక్ డ్రిల్‌లో వరదల సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో రక్షణ చర్యలు, పారిశ్రామిక ప్రమాదాల సమయంలో సహాయక చర్యలు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు, గాయపడిన వారికి తక్షణ వైద్య సేవలు అందించే విధానాలపై ప్రాయోగాత్మకంగా అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, ఆరోగ్య, మునిసిపల్, పరిశ్రమల శాఖతో పాటు ఇతర విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొనాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ మాక్ డ్రిల్ ద్వారా అవగహన కల్పించనున్న ట్లు ఆయన తెలిపారు. ప్రకృతి విపత్తులు లేదా పారిశ్రామిక ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రాణనష్టం, ఆస్తినష్టం తగ్గించడమే లక్ష్యంగా ఇటువంటి మాక్ డ్రిల్లు ఎంతో ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు.

## మృత కుటుంబానికి పలువురు సంతాపం

భూపాలపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త



భూపాలపల్లి సింగరేణి పర్సనల్ విభాగంలో సూపరిండెంట్ గా విధులు నిర్వహించిన దాసరపు సంజీవరావు అనారోగ్య కారణాలతో మృతి చెందాడు. ఆయన మృతి పట్ల బి ఎం ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆంటోనీ నాగేశ్వరరావు, ఎంవి రావు, భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ గడిపే చక్రపాణి, నాయకులు మండల శ్రీనివాస్, రాయ మల్లు, క్లారికల్, సిక్కా అసోసియేషన్ నాయకులు ఆకుల శ్రీనివాస్ భోగ రమేష్, సీనియర్ పాత్రికేయులు రాజేంద్రప్రసాద్, స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రతినిధులు శ్రీనివాస్, తదితరులు మృత కుటుంబానికి సంతాపం ప్రకటించారు.

# మెజార్టీలో లింగాపురం అత్యధికం.. బాపునగర్ అత్యల్పం

చెన్నారావుపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త

గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలు మండలంలో విభిన్నంగా కనిపిస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలుపొందగా మరికొన్ని గ్రామాల్లో స్వల్ప ఓట్ల తేడాతో విజయం సాధించారు. స్థానిక ఎన్నికల్లో భాగంగా మొత్తం 30 గ్రామాలకు గాను ఒక గ్రామం(అమృతండా) ఏకగ్రీవం కాగా 29 గ్రామాల్లో ఈనెల 17న ఎన్నికలు నిర్వహించారు. మొత్తం ఏకగ్రీవాన్ని కలుపుకొని ఇరవై ఒక్క గ్రామాల్లో కాంగ్రెస్, రెండు గ్రామాల్లో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు గెలుపొందగా మిగతా ఏడు గ్రామాల్లో బిఆర్ఎస్ గెలుపొందింది. కాగా మండలంలో 16 గిరిజన గ్రామాలు ఉండగా 15 కాంగ్రెస్, కేవలం జీడిగడ్డ తండా మాత్రమే బిఆర్ఎస్ గెలుపొందింది. కాగా బిఆర్ఎస్ మేజర్ గ్రామాల్లో పాగా వేసింది. కాగా అభ్యర్థులు గ్రామాల వారిగా అత్యధిక మెజార్టీ ఉన్న గ్రామాలు కొన్ని ఇలా ఉన్నాయి.

**-అత్యధికంగా లింగాపురం...**

కాగా మండలంలోని లింగాపురం కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిని పురం అనిత 556 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అలాగే కోనాపురంలో కాంగ్రెస్ బలపరిచిన మైదం రాకేష్ 507 ఓట్లతో ద్వితీయ స్థానంలో నిలిచారు. చెన్నారావుపేట గ్రామంలో బిఆర్ఎస్ బలపరిచిన కంది శ్వేత 420 లతో మూడో స్థానం, కాల్ నాయక్ తండ కాంగ్రెస్ బలపరిచిన లావుడ్య తిరుపతి 418 ఓట్లతో నాలుగో స్థానం, జల్లిలో బిఆర్ఎస్ అభ్యర్థి ఎడ సుధాకర్ 386 ఓట్లతో 5వ స్థానంలో నిలిచారు.

**-అత్యల్పంగా బాపునగర్....**

కాగా మండలంలోని కాంగ్రెస్ బలపరిచిన మాలోతు రామచంద్రు కేవలం 12 ఓట్లతో గెలుపొందారు. అలాగే ఉప్పరపల్లిలో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి చిలపాక అనిత 14 ఓట్లతో, జీడిగడ్డ తండాలో బిఆర్ఎస్ బలపరిచిన బానోతు వినోద 19 ఓట్లు, 16 చింతల తండాలో బానోతు విక్రమ్ 20 ఓట్లు, గొల్లపల్లిలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిని గుగులోతు నీల 24 ఓట్లతో స్వల్పంగా నిలిచారు.

**-చెన్నారావుపేటలో చెల్లని ఓట్లు అత్యధికం....**

కాగా చెన్నారావుపేట గ్రామంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ అభ్యర్థులు కాకుండా బరిలో నిలిచిన మిగతా ఆరుగురు అభ్యర్థులు కలిపి 127 చెల్లని ఓట్లు పోలయ్యాయి. కాగా ఉప్పరపల్లిలో 52, కోనాపురంలో 49 ఓట్లు చెల్లకుండా పోయాయి. అలాగే లింగగిరిలో, ఉప్పరపల్లిలో నోటాకు 10 ఓట్లు చొప్పున పోలయ్యాయి.

## బిఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శిగా రాము పటేల్

చెన్నారావుపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త



బిఆర్ఎస్ మండల యూత్ ప్రధాన కార్యదర్శిగా మండలంలోని లింగగిరి గ్రామానికి చెందిన దాసరి రామ్ పటేల్ నియమితులయ్యారు .మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు. నియమించడం జరిగిందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్ లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో యూత్ కార్యవర్గాన్ని బలోపేతం చేస్తూ పార్టీ అభివృద్ధికి పాటుపడుతున్నారు. తనపై నమ్మకంతో మండల ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల సంతోషం వ్యక్తం చేసి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## రెండు గ్రామాల్లో ఉప సర్పంచ్ ఎన్నిక

చెన్నారావుపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త





మండలంలోని కోనాపురం, లింగగిరి గ్రామాల్లో శనివారం ఉప సర్పంచ్ ల ఎన్నిక చేపట్టారు. సర్పంచ్ ఎన్నికలతో పాటే ఉపసర్పంచ్ ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా ఈ గ్రామాల్లో అనివార్య అనివార్య కారణాలతో వాయిదా పడినట్లు అధికారులు పేర్కొన్నారు. కాగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎంపీడీవో వెంకట సాయి శివానంద్ ఆయా గ్రామాలకు వెళ్లి నిబంధనల ప్రకారం గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులందరి సమక్షంలో ఉప సర్పంచ్ ఎన్నికలు నిర్వహించారు. కాగా మండలంలోని కోనాపురం గ్రామంలో ఉప సర్పంచ్ గా మండల నరసింహ రాములు, అలాగే లింగగిరి లో ఉప సర్పంచ్ గా సప్పిడి ప్రియాంకలు ఎన్నికైనట్లు ఎంపీడీవో తెలిపారు. కాగా ఎన్నిక సందర్భంగా ఎలాంటి ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. దీంతో మండలంలో గ్రామ పంచాయతీ ల పాలకవర్గం ఎన్నిక పూర్తి కావడం జరిగింది అన్నారు.

## ఉప్పరపల్లికి నాడు ఎంపీటీసీ

**-నేడు గ్రామ సర్పంచ్ కలిసొచ్చిన దళిత రిజర్వేషన్**

చెన్నారావుపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త



దళిత సామాజిక వర్గానికి చెందిన సామాన్య మహిళ నాడు ఎంపీటీసీగా గెలుపొంది నేడు అదే మేజర్ గ్రామ పంచాయతీకి సర్పంచ్‌గా ఎన్నికైన సంఘటన మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో నెలకొంది గ్రామానికి చెందిన చిలపాక మొగిలి గ్రామీణ వైద్యుడిగా పనిచేస్తుంటాడు.ఇతని భార్య అనిత 2013 లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీటీసీగా గెల్పొందారు. కాగా కొన్ని సంవత్సరాలకు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. రిజర్వేషన్ లో భాగంగా ఉప్పరపల్లి సర్పంచ్ ఎస్సీ కి ఖరారైంది. దీంతో కొంత నర్సంపేట మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టి నిర్ణయంతో కొత్త అనుభవం కలిగిన అనితను బరిలో నిలిపారు. దీంతో ఎన్నికల్లో అనిత సమీప కాంగ్రెస్ అభ్యర్థిపై 14 ఓట్ల మెజారిటీ తో సర్పంచ్ గా గెలుపొందారు. వచ్చిన అవకాశంతో గెలుపొందడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే సహకారం బిఆర్ఎస్ గ్రామ పార్టీ ప్రోత్సాహంతో గ్రామాన్ని అభివృద్ధిలో ముందు ఉంచేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు.

## చోరీ కేసులో దోషికి ll నెలల జైలు శిక్ష

భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:

భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 2016లో నమోదైన చోరీ కేసులో నిందితుడికి 11 నెలల జైలు శిక్ష విధించారు. భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఒక క్రిమినల్ కేసులో ప్రిన్సిపల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ ఎస్. ఆర్. దిలీప్ కుమార్ నాయక్ తీర్పు ప్రకటించారు. ఈ కేసులో నిందితుడు బంద సంపత్ పై దోషం రుజువైన నేపథ్యంలో కోర్టు వారు అతనికి 11 నెలల సాధారణ కారాగార శిక్ష విధించారు. ఈ కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసిన అధికారి సీఐ జి వేణు , కోర్టు ప్రక్రియలో సమర్థంగా వాదనలు నిపించిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏ కుమార్, సిడిఓ సురేష్, హోంగార్డ్ శంకరయ్యను భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రశంసించారు. జిల్లా పరిధిలో నేరాలపై కఠినంగా చర్యలు తీసుకుంటూ బాధితులకు న్యాయం కల్పించడంలో పోలీస్ శాఖ నిరంతరంగా కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

## మ్యాథమెటిక్స్ ఫోరం ఆధ్వర్యంలో ప్రతిభ పోటీలు

నెక్కొండ, డిసెంబర్ 20, ప్రభాతవార్త



తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నెక్కొండ మండల టిఎంఎఫ్ నెక్కొండ మండలశాఖ గణిత ప్రతిభ పోటీలను శనివారం నెక్కొండ పాఠశాలలో నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో పరీక్ష పత్రంను మండల విద్యాధికారి బి రవికుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ ప్రతిభపాటవా పోటీలలో మొదటి బహుమతి టి ఎస్ ఆర్ ఎస్ పాఠశాలకు చెందినటువంటి ఏ లక్ష్మి ప్రణతి రెండవ బహుమతి, వర్షిత మూడో బహుమతి అఖిలా గెలుపొందడం జరిగింది. అదేవిధంగా జెడ్పి పాఠశాల స్థాయిలోక మొదటి బహుమతి అనుజశ్రీ, ద్వితీయ బహుమతి ఆర్ సాయి చరణ్, తృతీయ బహుమతి డి లతీకలు పొందడం జరిగింది. వీరికి పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఏ శ్రీదేవి చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎంఎఫ్ మండల అధ్యక్షుడు టీ రవీంద్రనాథ్, ప్రధాన కార్యదర్శి పి.సుధాకర్ రెడ్డి, కోశాధికారి శరత్చంద్ర, జిల్లా కౌన్సిలర్ కృష్ణవేణి, గణిత ఉపాధ్యాయులు కిషన్ రావు, ప్రభాకర్ దివ్య శ్రీ మొదలగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-డిఎస్పి తిరుపతిరావు**

గార్ల,డిసెంబర్20,ప్రభాతవార్త:

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని డిఎస్పి తిరుపతిరావు సూచించారు. జిల్లా ఎస్పి శబరీష్ ఆదేశాల మేరకు శనివారం స్థానిక కస్తూర్బా పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో డిఎస్పి మాట్లాడుతూ ఏ పోలీస్ అధికారి నేరుగా వీడియో కాల్ చేయరని, అసలు డిజిటల్ అరెస్ట్ అనేది లేదని గుర్తించాలన్నారు. నకిలీ ట్రేడింగ్ యాప్‌లను, వెబ్‌సైట్‌లను రూపొందించి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని నమ్మించి ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. మోసపూరిత ఆఫర్లను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో నమ్మరాదన్నారు. సైబర్ ఉచ్చులో చిక్కిన వారు వెంటనే 1930కు సమాచారం ఇవ్వాలని, సైబర్‌క్రైమ్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ రవికుమార్, ఎస్సై సాయికుమార్, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.



## నిరుద్యోగులకు జాబ్ మేళా

భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ఈనెల 23న జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఉపాధి కల్పనాధికారి ఆరూరి శ్యామల తెలిపారు. ఆదర్శ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు జిల్లాలో పనిచేయుటకు ఉద్యోగాల ఎంపికకు జాబు మేళ నిర్వహించబడునని అభ్యర్థుల వయసు 18 నుండి 35 సంవత్సరాల నిరుద్యోగ యువకులు అర్హులని, టీం లీడర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ , మెకానిక్ ఉద్యోగాల కు ఆసక్తిగల యువకులు విద్యార్హతల సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు , బ్యాంక్ పాస్ బుక్ , డ్రైవింగ్ లైసెన్స్ జిరాక్స్ కాపీలతో ఈనెల 23న భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఉదయం 11 గంటలకు జరుగు జాబు మేళాకు హాజర అవ్వాలని వివరాలకు 9701078288 నెంబర్లు సంప్రదించగలరని ప్రకటనలో తెలిపారు.

## పర్వతగిరి మండల ఎంఈఓగా ఏ.బిక్షపతి

పర్వతగిరి, డిసెంబర్20, ప్రభాతవార్త



పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారిగా సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఏ.బిక్షపతి మండల విద్యావనరుల కేంద్రంలో శనివారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం వారు కొంకపాక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్నారు. పాఠశాల విద్యాశాఖ నూతన ఆదేశాల మేరకు పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానని విద్యావ్యవస్థలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా పనిచేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఎంఈఓ గా ఉన్న లింగారెడ్డి ఎమ్మార్సీ సిబ్బంది, వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బిక్షపతి శుభాకాంక్షలు తెలిపారు.

## మండల స్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ లో కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ

ముత్తారం, ప్రభాతవార్త:

నేషనల్ మ్యాథమెటిక్స్ డేను పురస్కరించుకొని ముత్తారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ లో ముత్తారం కేజీబీవీ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. వై.అక్షి త మొదటి బహుమతి, పి.రేష్మ రెండో బహుమతి, ఏ.చందన మూడో బహుమతి సాధించారు. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జి.స్వప్న శనివారం విద్యార్థులను అభినందించారు.

# కాకులమర్రి శ్రీలతను అభినందించిన కేటీఆర్

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త

ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత మర్యాదపూర్వకంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిశారు.ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ 3,230 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పై భారీ విజయం



సాధించడంతో ఏటూరునా గారం గడ్డపై బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగిరింది. కేటీఆర్ ఆహ్వానం మేరకు హైదరాబాదులో కేటీఆర్ నివాసంలో కలిసారు. రాష్ట్రంలోనే అత్యధిక 3,230 మెజార్టీతో భారీ విజయం సాధించిన ఏటూరునాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత ను కేటీఆర్ అభినంది ంచి సత్కరించారు.మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. ఏటూరు నాగారం గ్రామపంచాయతీని మంచి అభివృద్ధి పథంలో నడిపించాలని కేటీఆర్ అన్నారు ఏ అవసరం ఉన్నా మీకు నేనున్నానని ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, రంజిత్ రెడ్డి, తాటికొండ రాజయ్య పాల్గొన్నారు.



# ములుగు వార్త

## మాజీ మంత్రి హరీష్ మర్యాద పూర్వకంగా కలిసిన కాకులమర్రి

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.



హైదరాబాద్ లో మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ని ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, ఏటూరు నాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత మర్యాదపూర్వకంగా కలిశారు. ఏటూరునాగారంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కాకులమర్రి శ్రీలత భారీ మెజార్టీతో గెలుపొందడంతో హరీష్ రావు కాకుల మ దంపతులను అభినందించారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబును అభినందించి కాకులమర్రి శ్రీలతకు శాలువా కప్పి సన్మానించి ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించాలని హరీష్ రావు అన్నారు.కాంగ్రెస్ పార్టీ మెడల వంచి భారీ విజయం సాధించటం మంచి పరిణామం అని ఇలాగే రాబోయే రోజుల్లో కూడా జడ్పిటిసి,ఎంపీపీ స్థానలను ములుగు జిల్లాలో కైవసం చేసుకుని జడ్పీ పీఠం దక్కించుకోవాలని హరీష్ రావు సూచించారు.

## యువజన సంఘాల నుండి క్రీడా సామాగ్రి కొరకు దరఖాస్తుల ఆహ్వానం

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.



భారత ప్రభుత్వం యువజన వ్యవహారాల మరియు క్రీడల మంత్రిత్వశాఖ 202526 ఆర్థిక సంవత్సరమునకు మేర యువ భారత్ వరంగల్ వారి ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రి పంపిణీ చేయుటకు ఉమ్మడి వరంగల్ జిల్లాల యువజన సంఘాల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తునట్టు మేర యువ భారత్ ఉమ్మడి వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మై భారత్ వెబ్ సైట్ లో రిజిస్టర్ అయిన ఉమ్మడి జిల్లాలు అనగా వరంగల్, హన్మకొండ, జనగాం, భూపాలపల్లి ,ములుగు, మహబూబాబాద్ జిల్లాలలోని యువజన సంఘాలు మేర యువ భారత్ కేంద్రంలో అనుసందనమైన యువజన సంఘాలు ,మహిళ మండలాల నుండి దరఖాస్తు ఈ నెల 31 వ తేదీ లోగా మేర యువ భారత్ కేంద్రలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. క్రీడా సామాగ్రికి దరఖాస్తుతో యువజన సంగం మై భారత్ వెబ్సైట్ రిజిస్ట్రేషన్ జిరాక్స్ తో పాటుగా వారి యొక్క బైలాస్ కాపీని కూడా జత చేయాలి, అదే మాదిరిగా గత కాలంలో వారు చేసినటువంటి కార్యక్రమాల పత్రికా ప్రకటనలు, ఫోటోలు జత చేయాలి. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి యువజన సంఘాలకు, మహిళ మండలిలకు క్రీడా సామాగ్రి ఇవ్వనునట్టు తెలిపారు. మరిన్ని వివరాలకు మేర యువ భారత్ కేంద్రం కార్యాలయంలో లేదా 08702958776 ఫోన్ నంబర్ ను సంప్రదించాలని కోరారు.

## టియస్ యూటీప్ మండల అధ్యక్షునిగా కిరణ్

ప్రభాతవార్త ఏటూరునాగారం డిసెంబర్ 20:





స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏటూరునాగారం లో టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు పోడెం సమ్మయ్య ముఖ్యఅతిగా హాజరై మాట్లాడుతూ 2026 మార్చిలో జరగనున్న ఎస్ఎస్సి పరీక్షలకు పాఠశాల విద్యాశాఖ విడుదల చేసిన టైం టేబుల్ పూర్తిగా శాస్త్రీయమైనదని కేవలం ఏడు పేపర్లకే దాదాపుగా 35 రోజులు నిర్ణయించడం అనాలోచితంగా ఉందని అన్నారు. పరీక్ష పరీక్షకు నాలుగు నుండి ఆరు రోజులు విరామం ఇవ్వడం వలన విద్యార్థుల ఆసక్తి తగ్గి అనవసర ఒత్తిడి పెరుగుతుందని ఒక పరీక్షకు ఒక్కరోజు విరామం చాలు అనేది విద్యావేత్తల అభిప్రాయం అని అన్నారు. ప్రభుత్వం పునరాలోచించి టైం టేబుల్ సవరించాలని కోరారు. సర్వీస్ ఉపాధ్యాయులకుటెట్ నుండి మినహాయింపు కొరకు కేంద, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అనంతరం నూతన మండల కమిటీ ఎన్నుకున్నారు.ఏటూరునాగారం మండల అధ్యక్షుడిగా పత్తి కిరణ్ ప్రధాన కార్యదర్శిగా పోడెం ప్రసాద్ ఉపాధ్యక్షులుగా మడే చిట్టి బాబు, ఎట్టి స్వరూప కోశాధికారిగా మండప సంతోష్ కార్యదర్శులుగా సిహెచ్ సుమన్, ఎం శ్రావణ్ కుమార్, ఎన్ వంశీ ప్రశాంత్, ఎన్ రజిని, బీ.రూప, వి జగన్, ఎండి మున్వర్, పి సరిత, ఎన్ రామచంద్రరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## సప్పిడి వెంకటేశ్వర్లుని పరామర్శించిన రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య.

మంగపేట డిసెంబర్20, ప్రభాతవార్త.



రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న సూచనతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఆధ్వర్యంలో మండలం లోని దోమేడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సప్పిడి వెంకటేశ్వర్లు కొద్ది రోజుల క్రితం మీటింగ్ కి వెళ్లి వస్తున్న తరుణం లో వాడగూడెం మూల మలుపు వద్ద ఇసుక లారీని తప్పించబోయి క్రింద పడిపోగా స్వల్ప గాయాలు అయ్యి చికిత్స నిమిత్తము ఇంటికి వచ్చారు అని తెలుసుకొని వారి నివాసం వద్ద కి వెళ్లి ఆరోగ్య పరిస్థితి ని తెలుసుకొని ధైర్యం చెప్పి పలు జాగ్రత్తలు సూచించి పరామర్శచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం లో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగల బుచ్చిరెడ్డి,మండల కార్యదర్శి ఆకుతోట వెంకన్న,మండల బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, సీనియర్ నాయకులు..మహ్మద్ ఆశీ, కొమరం కన్నయ్య, గద్దల సాయి,అచ్చులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల వాగ్వి వాదాల మధ్య వాయిదా పడిన రబీ తైబంది

గోవిందరావుపేట ప్రభాతవార్త

శనివారం రైతుల వాగ్వివాదాల మధ్య లక్నావరం రబీ తైబంది వాయిదా పడింది. మండల కేంద్రంలోని రైతు వేదికలో లక్నవరం చెరువు రబీ తైబంది సమావేశం మండల వ్యవసాయ అధికారి కే.జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. రైతుల వాదనలువాదోపవాదాలు విన్న, నీటిపారుదల శాఖ డి. ఈ. రవీందర్ రెడ్డి 6 వేల ఎకరాలకు సరిపడా నీరు ఉందని, శ్రీ రంపతి కాలువ 1100 ఎకరాలు రంగాపురం కోట కాలువ 4500 ఎకరాలు మొత్తం 5600 ఎకరాల రబీ సాగుకు తైబందిని ప్రకటించారు. దీంతో చల్వాయి రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ గతంలో బ్యాలెన్స్ మిగిలిపోయిన గౌరారం 400ఎకరాలను కూడా రబీ తైబందీగా ప్రకటించాలని పట్టుబట్టారు. రైతుల మధ్య ఏకాభిప్రాయం రాకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ సమావేశంలో ఆర్.ఐ.సునీల్ ఏ.ఈ. లు అఖిల్ రెడ్డి, దీపక్, ఉపేందర్ రెడ్డిలతో పాటు నీటిపారుదల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జ్యువెలరీ షాప్ లో చోరీ

వెంకటాపురం ప్రభాత వార్త,

వెంకటాపురం మండల కేంద్రంలో జై గణేష్ జువెలరీ షాప్ లో శనివారం మధ్యాహ్నం జరిగిన దొంగతనం మండల వ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. కొనుగోలుదారుల ముసుగులో ఆరుగురు మహిళలు జై గణేష్ జ్యువెలరీ షాప్ కి వచ్చి చాకచక్యంగా వెండి పట్టీలు దొంగతనం చేసిన దృశ్యం స్థానిక ప్రజలను ఆశ్చర్యకితులను చేసింది.పట్టపగలు జరిగిన ఈ చోరీతో ఏజెన్సీ ప్రాంతం ఒక్కసారి ఉలిక్కిపడింది.రోజువారి పనులు చేసుకుంటూ కాయకష్టంతో కడుపు నింపుకొని పేదలు ఉన్న ఈ పల్లెలోని జ్యువెలరీ షాప్ లో జరిగిన చోరీ మొత్తం జ్యువెలరీ షాప్ లో ఉన్న సీసీటీవీలో రికార్డు అయింది. వెండి పట్టీలు కొనుగోలుకు వచ్చినట్లు నటించిన ఆరుగురు మహిళలు షాపులో ఉన్న గుమస్తాను బురిడీ కొట్టించి అక్కడినుంచి ఒక్కొక్కరు మెల్లగా జారుకున్నారు.కొంతసేపటి తర్వాత జ్యువెలరీ షాప్ గుమస్తా ఈ విషయం గ్రహించడంతో ఈ విషయం బహిర్గతం అయింది.షాప్ యజమాని దొంగతనం జరిగింది అనే వాస్తవాన్ని గుర్తించి స్థానిక పోలీస్ అధికారులకు తెలియ చేసారు.పోలీసులు దొంగతనం జరిగిన ప్రాంతాన్ని నిషితంగా పరిశీలించారు.దొంగలని త్వరగతిన పట్టుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



# పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**మేడిపల్లి, ప్రభాతవార్త :**

పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగు తున్నదని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని కొండాపూర్ , మేడిపల్లి మండల పరిధిలోని 12 లక్షల 22 వేల విలువ గల 38 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పోరుమల్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ శివపంచయాతన హనుమాన్ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.. పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. 200 యూనిట్లకు ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లో మహిళకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఉచిత బస్సు సౌకర్యం ద్వారా సుమారు ఇప్పటి వరకు 200 కోట్లు ఉచిత ప్రయాణలు పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. ఉప ఎన్నికల్లో పోలైన ఓట్లలో 50 శాతం ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి వచ్చాయని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని ప్రకటించారు. స్వంత ఇంటి కల సాకారం కోసం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని, నియోజకవర్గంలో నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని, లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ.5 లక్షలఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు.



మండలం కేంద్రంలో నిర్మాణం పూర్తి చేసుకున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధి దారులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఇళ్లు లేక ఇబ్బందులు పడు తున్నామని నేడు ఇళ్ల పట్టాలు అందజేయడం పట్ల ప్రభుత్వ విప్ కు ధన్యవాదాలు తెలిపారు. కొండాపూర్ గ్రామంలో పద్మశాలి కుల సంఘానికి నిధులు కేటాయించాలని కోరుతూ ఇచ్చిన వినతి పత్రానికి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ కుమార్, భీమారం మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కుందరపు జలేందర్ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, తహసీల్దార్ మునీందర్, డైరెక్టర్ బలగం రాజేష్, శ్రీనివాస్ రెడ్డి, రావు శ్రీనివాసరావు, జలేందర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

## కాలం చెల్లిన పానీయాలు విక్రయిస్తున్న క్యాంప సంస్థ..?

**గోవిందరావుపేట ప్రభాతవార్త.**



జాతరే అదునగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న తీరు పని ఒత్తిడితో సాధ్యం కావడం లేదు అంటున్న అధికారులు,మండల వ్యాప్తంగా కెంప శీతల పానీయాల సంస్థ గడువు తీరిన శీతల పానీయాలను విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతోంది. మార్కెట్లో ఎక్కడ చూసినా ఏదో ఒకచోట క్యాంప సంస్థ ఎక్స్పైరీ కూల్ డ్రింక్స్ దర్శనమిస్తున్నాయి. అసలే శీతాకాలం అందులో మేడారం జాతర భక్తులు విపరీతంగా వస్తున్న సమయం, ఇదే అదనుగా సంస్థ గడువు తీరిన శీతాల పానీయాలను విచ్చలవిడిగా విక్రయిస్తుందని ప్రజలు తెలుపుతున్నారు. గతంలో కూడా ఇలాంటి సంఘటన జరిగిన సమయంలో ఫుడ్ ఇన్స్పెక్టర్కు కూడా సమాచారం ఇవ్వడం జరిగింది. సదరు ఫుడ్ ఇన్స్పెక్టర్ గతంలో భూపాలపల్లి, మహబూబాద్, ములుగు జిల్లాలు తాను ఒక్కడినే చూసుకుంటున్నానని తెలిపారు. ఒకసారి ఇన్స్పెక్షన్కు వచ్చిన సమయంలో క్యాంప గోడౌన్ ముసి ఉండడం వల్ల సాధ్యం కాలేదని అన్నారు. ఈసారి సమాచారం ఇవ్వగా మహబూబాబాద్ జిల్లాలో పూడి పాయిజన్ అయిందని తర్వాత వస్తానని తెలుపుతున్నారు. ఇలాంటి శీతల పానీయాలు విక్రయిస్తున్న వారిపై ఎలాంటి చర్యలు లేకపోవడం వల్లే పదేపదే గడువు తీరిన శీతల పానీయాలను విక్రయించడం ఈ ఏరియాలో వ్యాపారులకు పరిపాటిగా మారిందని ప్రజలంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చర్యలు చేపట్టి సంబంధిత సంస్థలపై శాఖపరమైన చర్యలు చేపట్టాలని, స్థానికులు కోరుతున్నారు. ఇకపై ఏ సంస్థ కూడా గడువు తీరిన శీతల పానీయాలను విక్రయించకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అధికారులు బాధ్యతారహిత్యంగా ప్రవర్తించరాదని అంటున్నారు.

# 560 సంస్థానాలను ఏకం చేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

**కోరుట్ల, ప్రభాతవార్త :**



560 సంస్థానాలను ఏకం చేసిన ఉక్కు మనిషి, భారత దేశ మొదటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఎమ్మెల్సీ అంజిరెడ్డి, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ లు అన్నారు. వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా కోరుట్ల పట్టణంలోని మినీ స్టేడియంలో యూనీటి మార్చ్ ఎక్ భారత్ అత్మనిర్భర్ భారత్ కార్యక్రమం శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో అహింసాయుత శాసనోల్లంఘనలో రైతులను సంఘటిత పరచడం, స్వాతంత్రం తర్వాత 560 కి పైగా సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేయడంలో ఆయన చేసిన కీలక కృషికి ఆయన ప్రసిద్ధి చెందారణి, దీని ఫలితంగా ఆయనకు "భారతదేశ ఉక్కు మనిషి" అనే మారుపేరు వచ్చిందన్నారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో, భారత పరిపాలనా సేవను స్థాపించడంలో కూడా ఆయన కీలక పాత్ర పోషించా రన్నారు. అనంతరం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, డా,చిట్నేని రఘు, కార్యక్రమ కన్వీనర్ పిల్లి శ్రీనివాస్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ, జిల్లా కార్యవర్గ సభ్యులుసుదవేని మహేశ్, గుగ్గిళ్ళ తుకారాం, దొనికెల నవీన్ మాజీ కౌన్సిలర్లు ఫ్లోర్ లీడర్ మాడవేని నరేష్, పెండం గణేష్, ఈ పట్టణ ప్రధాన కార్యదర్శులు చెట్లపెల్లి సాగర్, ఎర్ర రాజేందర్, ఉపాధ్యక్షులు కంఠం ఉదయ్, మ్యాకల గణేష్, కిసాన్ మోర్చా అధ్యక్షుల ఎల్లల నారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు ఇందూరు సత్యం, ఇందూరి తిరుమల వాసు, పోతుగంటి శ్రీను, చిరుమల్ల ధనుంజయ, రాచమడుగు శ్రీనివాస్ రావు, చెట్పల్లి ఓం ప్రకాష్, జక్కుల ప్రవీణ్, వళ్ళోజి నగేష్, ఉప్పులూటీ రాఘవులు, రాధారపు సత్యనారాయణ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాడిగే మహేష్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కలాల సాయి, చందు గోనెల రాజశేఖర్, మరిపెల్లి నవీన్, గుండేటి సాయి, ధమ్మా సంతోష్ , ఎడమనపెల్లి సాయి, ఆడేపు ప్రణయ్, బీజేపీ, బీజేవైఎం, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**కథలాపూర్ ప్రభాతవార్త**

శనివారం రోజున సిరికొండ గ్రామంలో మ్యాదారవేణి రామాంజనేయులు ఆధ్వర్యంలో. అభయ హాస్పిటల్ కోరుట్ల వారిచే నిర్వహించిన.వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరం లో వృద్ధులు, వికలాంగులు, మహిళల లకు జనరల్ ఫిజీషియన్ డాక్టర్ శివకృష్ణ వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షలు చేయించుకున్న రోగులకు అభయ ఆసుపత్రి వారు ఉచితంగా బిపి. షుగర్. ఇతర మందులు అందించారు.వైద్యులు తమ గ్రామానికి వచ్చి వైద్య పరీక్షలు చేయడం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు . దీనికి గాను యువకుడు మ్యాద రవేణి రామాంజనేయులు అందించిన సేవలను మెచ్చి సిరికొండ గ్రామ సర్పంచ్ ముదాం రవి, విడిసి చైర్మన్ కందారి కిషన్ రెడ్డి. శాలువాతో సన్మానించారు కాగా ఇలాంటి మరెన్నో సేవలు గ్రామ ప్రజలకు అందించాలని వారు అన్నారుఈ కార్యక్రమంలో దొప్పల జలంధర్, మాజీ సర్పంచ్ గాండ్ల స్వామి,ఆకుల నర్సయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ చుక్క దేవరాజం, ఆర్.ఎం.పి ప్రభురాజ్ కిషోర్, దివ్వి రాజు, ముజీబ్,బుదగుండ్ల పరమేశ్వర్, గాంధారి శ్రీనివాస్,మల్యాల శ్రీనివాస్, దులూరి శ్రీధర్, ముంజ నవీన్,ముంజ వెంకటేష్,నిమ్మ రాజు,గడ్డం శేఖర్,పాలేపు హరీష్,అల్లే రాందాస్,గట్ల మహేష్, దొమ్మటి శ్రీధర్,పుప్పాల శంకర్,కోడిపెల్లి జ్యోతి బాబు,తెడ్డు జగదీష్, శనిగారపు ప్రశాంత్, గ్రామ యువకులు, పెద్దలు పాల్గొన్నారు



# పంట అవశేషాలు కాల్చకండి

**కథలాపూర్, ప్రభాతవార్త :** రైతులు తమ పంట పొలాల్లో వేసిన పంటలు పూర్తయ్యాక వాటి అవ శేషాలను కాల్చవద్దని వ్యవసాయ అధికారి యోగిత అన్నారు. మండలంలోని గంభీర్ పూర్ గ్రామంలోని మ్యాకల రవికుమార్, ఏనుగుల రాజేశం, కమల్ల రాజేశం పొలంలో వరి కొయ్యలు కాల్చకుండా రోటా వేటర్ సహాయం తో నేలలో దున్నే ఆదర్శ వ్యవసాయ విధానాన్ని పరి శీలించారు. ఈ సంద ర్భంగా ఏవో యోగిత రైతుల తో మాట్లాడుతూ పంట అవశేషాల దహనం వలన భూసారం తగ్గుతుందని, భూమిలో ఉండేటటువంటి అన్ని రకాల సూక్ష్మక్రిములు, వానపాములు లాంటి రైతు నేస్తం అయినటువంటి జీవులు దహించబడతాయన్నారు. ఈ చర్యలతో పంటలకు మేలు చేసేటటువంటి సూక్ష్మజీవులు చనిపోతాయని, భూమిలో ఉండే పోషకాలు నిరుపయోగంగా మారుతాయన్నారు. రైతులు పంట అవశేషాలను కాల్చకుండా పంటను రోటోవేటర్ సహాయంతో చిన్న చిన్న ముక్కలుగా విచ్చిన్నం చేసి ఒక తడి నీరుపెట్టి కలియ దున్నడం వలన, వేస్ట్ డీకంపోజర్ లాంటివి వినియోగించి కలియదున్నినప్పుడు తొందరగా పంట అవశేషాలు కుళ్ళిపోయి. తర్వాత పంటకి కావలసినటువంటి పోషకాలు అన్ని అందు తాయన్నారు. దీని వలన రసాయనిక ఎరువుల వినియోగం చాలా వరకు తగ్గించుకోవచ్చని, పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**కథలాపూర్, ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కథలా పూర్ మండలంలోని గంభీర్ పూర్ గ్రామంలో రజక సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. అనంతరం తాండ్రియాలా గ్రామంలో కథలాపూర్ మండల పరిధిలోని అర్హులైన 40 మంది లబ్ధిదారులకు 40 లక్షల విలువైన కళ్యాణ లక్ష్మి చెక్కులను, 18 లక్షల 32 వేల విలువగల 52 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. మొన్న జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీ గెలుపు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉన్నారనడానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాయతి నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్, ఏఎంసి చైర్మన్ పుంద్ర నారాయణ రెడ్డి, పిసిసి మెంబర్ తొట్ల అంజయ్య, కట్ట శంకర్, కిషన్ రెడ్డి, గంగారావు శేఖర్, పులి హరి ప్రసాద్, పోతు శేఖర్, చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్స్ డే ఉత్సవాలను జయప్రదం చేయండి

డిసెంబర్ 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:పెన్షనర్స్ డే సందర్భంగా శనివారం 20 డిసెంబర్ 2025 న ఎస్.జి.పి.ఏ.టి. హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్షులు ఇ.నరసింహ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఇ. నరసింహ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 22 న రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ తెలంగాణ హనుమకొండ జిల్లా కార్యాలయ నూతన మీటింగ్ హాల్ ప్రారంభోత్సవము, మరియు 2026 వ సంవత్సర డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ, జాతీయ పెన్షనర్స్ డే ఉత్సవాలను 22వ తేదీన ఉదయం 10 గంటల నుండి నిర్వహించబడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియ పెన్షనర్స్ ఫెడరేషన్ చైర్మన్ పీ.కే.శర్మ , జనరల్ సెక్రెటరీ డి. సుధాకర్, పూర్వ చైర్మన్ ఎస్.ఎస్.దూబే, సెక్రటరీ జనరల్ జి.పూర్ణచందర్ రావు,ఎస్.జి.పి.ఏ.టి. రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ. రాజేంద్ర బాబు, ఎం.వి. నర్సింగా రావు, సత్య దేవ్ సింగ్ అధ్యక్షులు ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ ఉత్తర ప్రదేశ్ ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారు. అతిథులుగా ఏ.శ్రీనివాస్ కుమార్ డిప్యూటీ డైరెక్టర్



హనుమకొండ,టి. రాఘవరెడ్డి రీజినల్ ఆఫీసర్ ఆర్ అండ్ బి, కె. జనార్దన్ రెడ్డి రిటైర్డ్ సి.ఈ. ఆర్ అండ్ బి మరియు రాష్ట్ర నాయకులు పాల్గొంటున్నారు. ఈ సమావేశంలో పెన్షనర్ల జాతీయ, రాష్ట్ర నాయకులు పెన్షనర్లు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను జాతీయ, రాష్ట్రస్థాయిలో ఉన్నటువంటి పెన్షనర్ల సమస్యలను విపులంగా విశదీకరిస్తారు. రిటైర్డ్ అయిన పెన్షనర్లందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కే. సమ్మారెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎల్. ప్రకాష్, చీఫ్ అడ్వైజర్ రత్నాకర్, ఆర్థిక కార్యదర్శి సూర్య ప్రకాష్,జిల్లా కమిటీ సభ్యులు సింగారెడ్డి, సత్యనారాయణ, రమేష్ జ్యోతి రమణి,ఎల్. ప్రభాకర్ రెడ్డి, కె. దేవదాసు, వెంకటేశ్వర్లు, పి.రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ధర్మసాగర్ డిసెంబర్ 20 (ప్రభాతవార్త):



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం కరుణాపురం గ్రామంలో గల క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరంలో దైవజనులు డాక్టర్ పాల్సన్ రాజ్ డాక్టర్ గోపు ప్రకాష్ ల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ క్రిస్టియానిటీ అంటే మతం కాదని మనిషికి జీవన విధానం నేర్పే ఒక మార్గం అని తప్పు చేయకుండా శాంతియుతంగా ప్రేమతో సహనంగా సమాజంలో జీవించాలనేది క్రిస్టియానిటీ యొక్క లక్షణమని అన్నారు.నేను ఎమ్మెల్యేగా గెలవడానికి నా కూతురు ఎంపీగా గెలవడానికి క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరం యొక్క ప్రార్ధనలు కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరం పాస్టర్లు వాలంటీర్లు భక్తులు పెద్ద పెండ్యాల సర్పంచ్ గా గెలిచిన తోట నాగరాజు కరుణాపురం సర్పంచ్ గా గెలిచిన గుర్రపు రీనా గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ కి ఎంపికైన తాటికాయల జెడ్పిహెచ్ఎస్ విద్యార్థిని

ధర్మసాగర్ డిసెంబర్ 20(ప్రభాతవార్త):

హనుమకొండ జిల్లాలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్లో తాటికాయల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని ఆమంచ గీతిక శ్రీ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది.గ్రామానికి చెందిన ఆమంచ రమేష్ కుమార్తె అయిన గీతిక శ్రీ మున్సిపల్ నీటి లీకేజీని స్వయంచాలకంగా గుర్తించే విధానం అనే అంశంపై రూపొందించిన ప్రాజెక్ట్ జిల్లా స్థాయి న్యాయనిర్ణేతల ప్రశంసలు పొందింది.హనుమకొండలోని సెయింట్ పీటర్స్ హైస్కూల్లో డిసెంబర్ 18 నుండి 20 వరకు నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్లో ఈ ప్రాజెక్ట్ను ప్రదర్శించగా వినూత్న ఆలోచన సామాజిక ప్రయోజనం సాంకేతిక స్పష్టత అంశాల్లో అత్యుత్తమంగా నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది.ఈ ప్రాజెక్ట్కు పి దీప్తి భౌతిక శాస్త్ర ఉపాధ్యాయిని జి ఉషారాణి జీవ శాస్త్ర ఉపాధ్యాయినిమార్గదర్శకులుగా వ్యవహరించారు. విద్యార్థిని ప్రతిభకు



పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఫాతిమా మేరీతో పాటు సీనియర్ ఉపాధ్యాయులు డి నవీన్ కుమార్ టి వసుందర పి శ్రీనివాస్ బి రాజు ఎస్ ఇందిరాణి ఎన్ కల్యాణ్ పిఎస్ హెచ్ఎం బి వెంకటేశ్వరరెడ్డి రాజు హేమలత అభినందనలు తెలిపారు.రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ గీతిక శ్రీ మరింత మెరుగైన ప్రతిభ కనబరిచి పాఠశాల పేరు ప్రతిష్ఠలు నిలబెట్టాలని ఉపాధ్యాయులు ఆకాంక్షి ంచారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఆరూరి

కాజీపేట్ డిసెంబర్20(ప్రభాతవార్త)



వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 44వ డివిజన్ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన భాషబోయిన,కుమారస్వామి,ప్రసాద్, సిద్ధూ,తండ్రి,లక్ష్మీ ్మనారాయణ ఇటీవల మరణించగా వారి నివాసానికి ఆరూరి.రమేష్ వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం చెప్పారు.

# సైనిక పాఠశాల ప్రారంభోత్సవం ఎప్పుడు

నారాయడిసెంబర్ 20, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :




హనుమకొండ జిల్లాకు కేంద్ర ప్రభుత్వం మంజూరీ చేసిన సైనిక పాఠశాల ఇంకెన్నాళ్లకు ప్రారంభమవుతుందని మేధావి వర్గం ప్రజాప్రతినిధులను ప్రశ్నించినది. . ప్రొఫెసర్ వెంకటనారాయణ, దామెర నర్సయ్య, తేరాల యుగంధర్, నాగులగాం నర్సయ్య మాట్లాడుతూ.. 2014లో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తర్వాత ప్రాముఖ్యత, ఉన్నతమైన చారిత్రక వారసత్వం కలిగిన జిల్లాగా వరంగల్ ప్రాంతానికి సైనిక పాఠశాల మంజూరీతో స్థానికుల్లో సంతోషం వెల్లివిరిసింది.. మంజూరీ అయినప్పటినుండి నర్సంపేట వినియోగదారుల మండలి, ఓరుగల్లు వినియోగదారుల రక్షణ సమితి, మరియు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థల ఆద్వర్యంలో ఎప్పటికప్పుడు ప్రజాప్రతినిధులను కలవడం పాఠశాల ప్రారంభం గురించి వారికి ప్రాతినిద్యం చేస్తున్నా ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదని ఆవేదన వెలుబుచ్చారు. . అనేక పర్యాయాలు గత ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు కి, మంత్రివర్యులు కడియం శ్రీహరి కి, రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనంద భాస్కర్ కి, మేయర్ గుండు సుధారాణి కి, పార్లమెంటు సభ్యులు పసునూరి దయాకర్ కి, అజ్మీరా సీతారాం నాయక్ కి, బూర నర్సయ్య గౌడ్ కి, గత కేంద్ర మంత్రివర్యులు బండారు దత్తత్రేయ, జి. కిషన్ రెడ్డి కి, డిఫెన్స్ మినిస్టర్ రక్షణ మంత్రి రంజిత్ సింగ్ కి వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. ఐనప్పటికినీ ఎలాంటి ఫలితం కనిపించలేదు. సైనిక పాఠశాల ప్రారంభోత్సవం వరంగల్ వాసులకు కలగానే మిగిలిపోయింది. దయచేసి, అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు, విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు చొరవతీసుకొని వరంగల్ (అర్బన్)/హనుమకొండ జిల్లాకు మంజూరైన "సైనిక పాఠశాల" ను తిరిగి ఇక్కడే ప్రారంభింపజేయడానికి కృషిచేయగలరని మనవి చేస్తున్నాము అని అన్నారు. ఈ ప్రెస్ మీట్ లో కజాంపురం దామోదర్, మార్క రవీందర్ గౌడ్, తాడూరి లక్ష్మి ్మనారాయణ, కొండబత్తిని రాజేందర్, గోకారపు రాజేందర్, అనుగమ్ జనార్ధన్, గంటి సాంబయ్య గంగారపు యాదగిరి పాల్గొన్నారు.

# బ్లూమింగ్ బర్డ్స్ పాఠశాలలో సెల్ఫ్ గవర్నెన్స్



రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 20

ఈరోజు మండల కేంద్రంలోని బ్లూమింగ్ బడ్స్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నీ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు గా వ్యవహరించి పాఠాలు బోధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయినిగా రిత్విక, ఉపాధ్యాయులుగా ఐశ్వర్య ,రాకేష్ , ప్రతిక్, మనోజ్, విక్కి నాయక్, సాస్విని, సాకృతి, వర్షిత్ వ్యవహరించారు. పాఠశాల కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు/ప్రిన్సిపల్ ఎనగందుల సంతోష్ , పాఠశాల డైరెక్టర్లు కళ్యాణ్ గౌడ్, వేణు మరియు ఉపాధ్యాయులు రాజు, సునీల్, సుమలత, శ్రీవాణి, పద్మ, చైతన్య, శైలజ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వద్దన్నపేట ది ।, రాయపర్తి హాజరై ఉపాధ్యాయులగా వ్యవహ రించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది.

# మీనాక్షి నటరాజన్ ను కలిసిన అజంజాహి కార్మికులు

### కార్మిక భవనం కబ్జా పై వివరించిన కార్మికులు
### కబ్జాదారుల కొమ్ముకాస్తున్న కాంగ్రెస్ నేత పై ఫిర్యాదు
### నిర్వాసితులుగా కార్మిక కుటుంబాలు
### ఆదుకోవాలంటూ కాంగ్రెస్ నేత అధ్వర్యంలో విజ్ఞప్తి

**వరంగల్ సిటి డిసెంబర్20 ప్రభాతవార్త**



అజంజాహి మిల్లు కార్మిక భవనం కబ్జా పై తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ ను, జిల్లా ఇంఛార్జి,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని అజంజాహి కార్మిక కుటుంబాలు కలువడం జరిగింది.కార్మికుల కష్టం తో నిర్మించిన కార్మిక భవనం ను కొంత మంది జిల్లా కాంగ్రెస్ నేతల హస్త బలం తో కాసం ఓం నమః శివాయ భవనం కాజేయాలని చూశారని వివరించారు.కార్మిక భవనం కూల్చివేతకు సహకరించి భూమి పూజ లో పాల్గొని అండగా ఉన్న కాంగ్రెస్ నేత పై ఫిర్యాదు చేసినట్టు సమాచారం.వరంగల్ చుట్టుపక్కల గ్రామాల నివాసితులకు జీవనాధారం గా అజంజాహి మిల్లు ఉండేదని,ఇప్పుడు ఆ భూములు కబ్జా కు గురి అవుతున్నాయని అన్నారు.స్వాతంత్ర్యానికి పూర్వం 10,000 మందికి పైగా ఉద్యోగాలను అందించిన ఆజంజాహి మిల్లు శాశ్వతంగా మరుగున పడిపోవడంతో ఉద్యోగులు,వారి కుటుంబాలు నిర్వాసితులు గా మారారు. కనిసం కార్మిక భవనం ను కాపాడాలని హైదరాబాద్ లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్,మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లకు యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొరవి పరమేశ్వర్ ఆధ్వర్యం లో అజంజాహి మిల్లు కార్మికులు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా కార్మికులు వారి యొక్క సమస్యలు తెలియపరుస్తూ 318 మంది కార్మికుల స్థలం విషయం గురించి వారికి విన్నవించారు.కార్మిక భవన్ కబ్జా కు మాజి ఎమ్మెల్సీ కొండా మురళీదర్ అండగా నిలబడి సహకరించారని తెలుపడం తో మీనాక్షి నటరాజన్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించారని తెలిపారు.సీఎం దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు.కబ్జా చేయాలని చూస్తున్న అజంజాహి కార్మిక భవనం పై జరుగుతున్న కబ్జా విషయం మా దృష్టిలో ఉందని సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి వర్గంతో మాట్లాడి కార్మికులకు,వారి కుటుంబాలకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారని సమాచారం.అదే స్థలంలో కార్మిక భవన్ తిరిగి నిర్మించాలని కోరారు. మీనాక్షి నటరాజన్,మంత్రి పొంగులేటి ని కలిసిన వారిలో ఐఎఫ్టియు వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్,కొమ్ముల సందీప్ కుమార్,సింగిరెడ్డి యశోద,గుత్తికొండ రవి,గద్దల శ్యామ్,సిరిమల్లె మార్కండేయ,ఆరేల్లి బిక్షపతి,కొమ్ముల కృష్ణ తదితరులు ఉన్నారు.




## గీసుగొండలో మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్ష

**గీసుగొండ ప్రభాతవార్త .**



టీఎంఎఫ్ ఆధ్వర్యంలో గీసుగొండ మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్షను "జడ్పిహెచ్ఎస్ ధర్మారం" పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక మండల విద్యాధికారి ఖివై. సాంబయ్యఖి అధ్యక్షత వహించారు. ఇండియన్ బ్యాంక్ మేనేజర్ ఖిమంజువాణిఖి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంజువాణి మాట్లాడుతూ, "గణితంలో మంచి ప్రతిభ సాధిస్తే భవిష్యత్తులో ట్రిపుల్ ఐటీ, ఇంజనీరింగ్, బ్యాంకింగ్ వంటి రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు" అని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ ప్రతిభ పరీక్షలో మండలంలోని అన్ని జిల్లా పరిషత్ పాఠశాలలు, కేజీబీవీ పాఠశాలల నుంచి ముగ్గురు చొప్పున విద్యార్థులు పాల్గొన్నారు. ఫలితాలలో జడ్పిహెచ్ఎస్ ధర్మారం పాఠశాల విద్యార్థినిలు ఖిఆర్. అనన్య,ఖి టి. మోక్షి తలు మొదటి స్థానం సాధించగా, "జడ్పిహెచ్ఎస్ గంగాదేవిపల్లి విద్యార్థిని డి. వైష్ణవి ద్వితీయ స్థానంలో నిలిచారు. ప్రతిభ చూపిన విద్యార్థినిలకు టీఎంఎఫ్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. కుమారస్వామి, జిల్లా కోశాధికారి శ్రీనివాసాచారి, గణిత ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## 22 నుంచి మొబైల్ యాప్ ద్వారా రైతులకు యూరియా పంపిణీ

**గీసుగొండ ప్రభాతవార్త .**




రైతులకు యూరియా సక్రమంగా అందించడంతో పాటు ఎరువుల విక్రయ కేంద్రాల వద్ద రద్దీని తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం మొబైల్ యాప్ ద్వారా యూరియా పంపిణీ చేపట్టనున్నట్లు మండల వ్యవసాయ అధికారి పి. హరి ప్రసాద్ బాబు తెలిపారు. ఈ విధానం ఈ నెల డిసెంబర్ 22 (సోమవారం) నుంచి అమల్లోకి రానుందని చెప్పారు. ఈ నేపథ్యంలో గీసుగొండ మండలం కొనాయమాకుల రైతు వేదికలో రైతులు, డీలర్లు, విస్తరణ అధికారులకు ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌పై అవగాహనా సమావేశం నిర్వహించారు. యాప్ ద్వారా యూరియా బుకింగ్, విక్రయ విధానంపై పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చారు. అధికారి వివరించినట్లు!! పట్టాదారు పాస్‌బుక్ ఉన్న రైతులు తమ (పిపిబి )నంబర్‌తో నేరుగా లాగిన్ కావచ్చు. పట్టా లేని రైతులు (ఆధార్ కార్డు )ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఎరువులు తీసుకునేటప్పుడు ఆధార్ చూపడం తప్పనిసరి. కౌలు రైతులు భూ యజమాని పిపిబి నంబర్ నమోదు చేసి, యజమాని మొబైల్‌కు వచ్చే ఓటీపీ ద్వారా ధృవీకరణ పూర్తి చేయాలి. అనంతరం తమ ఆధార్ వివరాలు నమోదు చేసి యూరియా బుకింగ్ చేసుకోవచ్చు. సాగు విస్తీర్ణం ఆధారంగా ఎరువుల పంపిణీ విడతలుగా ఉంటుందని తెలిపారు.0–1 ఎకరం: ఒక విడతలో మొత్తం ఎరువులు1–5 ఎకరాలు: రెండు విడతల్లో5–20 ఎకరాలు: మూడు విడతల్లో20 ఎకరాల పైగా: నాలుగు విడతల్లోపంట విస్తీర్ణాన్ని బట్టి రైతుకు గరిష్ఠంగా ఎన్ని బస్తాలు అర్హతగా ఉన్నాయో (ఎలిజిబుల్ బ్యాగ్స్) యాప్ స్వయంగా లెక్కిస్తుందని చెప్పారు. ఒక విడత ఎరువులు తీసుకున్న తర్వాత తదుపరి స్లాట్ బుకింగ్‌కు 15 రోజుల గ్యాప్ తప్పనిసరి అని, స్లాట్ బుక్ చేసిన 24 గంటల్లోపు డీలర్ వద్ద ఎరువులు తీసుకోకపోతే బుకింగ్ రద్దు అవుతుందని హెచ్చరించారు. డీలర్లు అప్రమత్తంగా ఉండి వాలంటీర్ల సహాయంతో రైతులకు యూరియా బుకింగ్ చేయించి సరఫరా సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. అలాగే మండల కేంద్రంలోని గ్రామ కార్యదర్శులు, జీపీఓలు యాప్‌పై అవగాహన కల్పించి రైతులకు సహకరించాలని కోరారు. తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపీడీఓ కృష్ణవేణి, ఎంపీవో శ్రీనివాస్, ఎఈఓలు స్మిత, అఖిల, గీత, ప్రియాంక, డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీఎన్నికలు సక్సెస్ మీట్

**గీసుగొండ ప్రభాతవార్త.**



గ్రామపంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలు సజావుగా ముగిసినందున ఎన్నికలకు సహకరించిన పంచాయతీ కార్యదర్శిలు , గ్రామా పాలన అధికారులు ,ఆఫీసు సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది, గ్రామపంచాయతీ ఎంపీడబ్ల్యులకు అభినందనలు తెలియజేయడానికి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సక్సెస్ మీటింగ్ జరుపుకోవడం జరిగింది .ఇందులో గౌరవ ఎంపీడీవో ఎన్నికలకు సహకరించిన అన్ని వర్గాల వారికి కృతజ్ఞతలు తెలిపారు. తాసిల్దార్ రియాజుద్దీన్ మాట్లాడుతూ కలిసికట్టుగా ఉంటే ఏ పనైనా సులభంగా సాధించవచ్చని అందరికీ అభినందనలు తెలిపి శాలువాలతో అందరిని ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో ఎంపిఓ పాక.శ్రీనివాసులు , సూపరిండెంట్ కమలాకర్, ఏఈ అనిల్ కుమార్ ,ఏవో హరి ప్రసాద్ ,పంచాయతీ కార్యదర్శులు ,గ్రామ పాలన అధికారులు, ఈజీఎస్ స్టాఫ్, ఆఫీస్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు .

## మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**గీసుగొండ ప్రభాతవార్త.**



గీసుగొండ గ్రామానికి చెందిన మంద ముత్తయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న వెంటనే కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రజా సేవకులు, పేదల పెన్నిధిగా పేరొందిన "అల్లం బాలకిషోర్ రెడ్డి" తరఫున మృతుని కుటుంబానికి రూ.5,000 నగదు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సహాయాన్ని జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరగొని రాజ్‌కుమార్, అల్లం మర్రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుడి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దౌడు బాబు, కోల కుమార స్వామీ, మేకల యాకుబ్, పొగాకు భిక్షపతి, దొనికేల రాములు, దౌడు సునీల్, దౌడు నర్సయ్య, రాగిరి రాజేందర్, దౌడు రాజు, కురిమిల్ల వేణు, ఎండీ షరీఫ్, దౌడు రాజేష్, పాకనాటి సురేష్, కోట ఐలయ్య, దౌడు ప్రకాశం, దౌడు భిక్షపతి, దౌడు రాంబాబు, పాకనాటి మధు, పసుల యుగంధర్, కోట నగేష్, మేకల బాబు, మేకల రాజు, కోట పర్శ, మేకల సుమన్, మేకల శ్రీను, పుల్లా భిక్షపతి, చాపర్తి రాజు, చాపర్తి వరుణ్, దౌడు రవి, మల్లేశం, మేకల అజయ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సెర్ప్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక

### ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం నూతన జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా సారయ్య వెంకట్

**వరంగల్,ప్రభాతవార్త డిసెంబర్ 20:**



గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ గ్రామీణ అభివృద్ధి సంస్థ (సెర్ప్‌డిఆర్డిఏ) లో పనిచేస్తున్న వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు శుక్రవారం డిఆర్డిఏ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసుకొని నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా కాందారి సారయ్య కోశాధికారిగా గుగులోతు వెంకన్న ఉపాధ్యక్షులుగా గోలి కొమురయ్య (పర్వతగిరి)గుండేటి కుమారస్వామి (సంగెం) శారద (దుగ్గొండి) కోశాధికారిగా వనమ్మ (నర్సంపేట) సహాయ కార్యదర్శులుగా రాజయ్య సంపత్ యాకూబ్ కార్యవర్గ సభ్యులుగా మంజుల బాబు సుధాకర్ మోహన్ బాబు సురేష్ గౌరవ అధ్యక్షులుగా మెట్టు దాసు (దీశిలీగీ వరంగల్) సలహాదారులుగా అనిల్ (హెడ్ కోటర్) రమేష్ లీగల్( దుగ్గొండి) అడ్వైజర్ గా కందిక సుధాకర్ (నల్లబెల్లి) లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షుడు సారయ్య ఉపాధ్యక్షుడు గోలి కొమురయ్య లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిల్లాలోని ఎస్టీ ఎస్టీ ఉద్యోగులందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించడం కృషి చేస్తామన్నారు. మా మీద నమ్మకంతో మాకు జిల్లా బాధ్యతలను అప్పగించిన ప్రతి ఒక్క ఉద్యోగికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## హరిహర పుత్ర అయ్యప్ప సేవా సమితి పడిపూజ

**వరంగల్ సిటీ డిసెంబర్ 20 ప్రభాతవార్త**

నగరంలోని శివనగర్ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ( రామాలయంలో) హరిహరపుత్ర అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో 22 సోమవారం ఉదయం మహా పడిపూజ అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు బత్తిని సతీష్ కుమార్ గురు స్వామి, బత్తుల సత్యం తెలిపారు. శనివారం హరిహరపుత్ర సేవా సమితి మహా పడిపూజ పోస్టర్ ను 34 డివిజన్ శివనగర్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరిహరపుత్ర అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మహా పడిపూజ అన్నప్రసాద వితరణ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. నిర్వాహకులు బత్తిని సతీష్ కుమార్ గురు స్వామి, మాట్లాడుతూ నేడు ఆదివారం అయ్యప్ప స్వామి నగర సంకీర్తన శివనగర్ నాల్గవ ప్లాట్ఫామ్ సమీపంలోని సిద్ధిబుద్ధి వినాయక దేవాలయం నుండి నగర సంకీర్తన ప్రారంభం అవుతుందని 22 సోమవారం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయంలో మహా పడిపూజ అన్నప్రసాద వితరణ నిర్వహిస్తుందందున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఈనెల 23న మీడబ్బు.. మీ హక్కు ప్రత్యేక శిబిరం

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*జనగామ టౌన్, డిసెంబరు 20 (ప్రభాతవార్త) :*

ప్రజలు క్లెయిమ్ చేసుకోని ఆర్థిక పరమైన ఆస్తులను తిరిగి పొందేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "మీ డబ్బు.. మీ హక్కు" కార్యక్రమంలో భాగంగా ఈనెల 23న జనగామ కలెక్టరేట్‌లో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ శిబిరం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ఏళ్ల తరబడి క్లెయిమ్ చేయని బ్యాంకు డిపాజిట్లు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా పాలసీలు తదితర ఆర్థిక ఆస్తులు యజమానులకు చేరేలా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజల సొమ్ము ప్రజలకే చేరాలన్న ఉద్దేశ్యంతో ఆర్బీఐ, ఐఆర్డీఏఐ, పిఎఫ్ఆర్డిఏ వంటి జాతీయ స్థాయి సంస్థలు, బ్యాంకులు, బీమా కంపెనీలు ఉమ్మడిగా ఈ శిబిరాలను నిర్వహిస్తు న్నాయన్నారు. శిబిరంలో ఆస్తులు క్లెయిమ్‌ల విధానంపై మార్గనిర్దేశం చేస్తారన్నారు. బ్యాంకుల్లో పదేళ్లకు పైగా క్లెయిమ్ చేయని డిపాజిట్లు ఉన్న పౌరులు ఉద్గం వెబ్‌సైట్ ద్వారా సులభంగా వివరాలు తెలుసుకోవ చ్చన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# ఈనెల 22న గ్రీవెన్స్ రద్దు

*జనగామ టౌన్, డిసెంబరు 20 (ప్రభాతవార్త) :*

ఈనెల 22న ప్రజావాణి కార్యక్రమం రద్దుచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 22న అన్ని గ్రామపంచాయతీలలో జరిగే మొదటి సమావేశంలో భాగంగా సర్పంచ్, వార్డుసభ్యుల ప్రమాణ స్వీకారణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈకార్యక్రమాన్ని ఎంపీడీవో, తహసిల్దార్‌లు పర్యవేక్షణ చేయాల్సి ఉంటుందన్నారు. అందువల్ల ఈనెల 22న జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దుచేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు.

# ఈనెల 23న జాబ్ మేళా

*జనగామ టౌన్, డిసెంబరు 20 (ప్రభాతవార్త) :*

జనగామ జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం వారి ఆధ్వర్యంలో ఈనెల 23న (మంగళవారం) జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారిణి పి.సాహితి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జనగామ జిల్లాకేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ సముదాయంలోని ఎస్-8 సమావేశపు గదిలో శ్రీ రైతుమిత్ర ఆర్గానిక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి చెందిన ప్లేస్‌మెంట్స్ కోసం ఇంటర్వ్యూలు జరుగుతాయని తెలిపారు. అర్హత, ఆసక్తిగల జనగామ జిల్లా, ఉమ్మడి వరంగల్ నిరుద్యోగ యువతీ యువకులు తమ బయోడాటా లేదా రెస్యూమ్‌లతోపాటు విద్యార్హత సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో ఉదయం 10.30గంటలకు నిర్వహించే జాబ్‌మేళాకు హాజరు కావాల్సిందిగా కోరారు. మరిన్ని వివరాలకు జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ జె.గీత మొబైల్‌నెంబర్ 7995430401ను సంప్రదించాలని ప్రకటన ద్వారా తెలిపారు.

# మర్యాద పూర్వక కలయిక..

*తరిగొప్పుల, డిసెంబరు 20 (ప్రభాతవార్త) :*

తరిగొప్పుల మండలంలోని అంకుషాపూర్ గ్రామానికి హుస్నాబాద్ నుంచి అంకుషాపూర్ గ్రామానికి బస్‌సౌకర్యం అందుబాటులో లేక పుట్టిన ఊరికి





బస్ సౌకర్యం కల్పించాలని కోరుతూ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ బైకని రమ బాలరాజ్ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్‌గౌడ్ కి వివరించగా, వెంటనే స్పందించిన మంత్రి ఓఎస్డీకి ఫోన్‌చేసి తక్షణమే బస్‌సౌకర్యం కల్పించాలని ఆదేశాలు జారీ చేశారని నూతన సర్పంచ్ తెలిపారు. అడుగగానే స్పందించిన మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బైకని రమ బాలరాజు యాదవ్‌ని గ్రామ అభివృద్ధికి స్వంత గా బైకని కొమురమ్మలచ్చయ్య పౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలను గుర్తుంచి మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ శాలువతో సత్కరించారు.

# పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం

*తరిగొప్పుల, డిసెంబరు 20 (ప్రభాతవార్త) :*

తరిగొప్పుల మండల పరిధిలోని సోలిపూర్ గ్రామ, మండలపరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఎన్.రాములు ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం శనివారం నిర్వహించారు. సమావేశంలో పోషకాహార విలువలు, వాటి ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. పిల్లలపట్ల తల్లిదండ్రుల తీసుకోవాల్సి న జాగ్రత్తలపై అవగాహనా కల్పించారు. అనంతరం నూతన సర్పంచ్ దండెం శ్రీనివాస్, ఉపసర్పంచ్ రవిలను పాఠశాల తరుపున సన్మానించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శకమిటీ చైర్మన్ సుజాత, ఉపాధ్యాయులు పద్మ, పద్మజా, సారంగపాణి, కార్తిక్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



జనగామ వార్త



# గ్రూప్3 ఫలితాల్లో సీనియర్ అకౌంటెంట్‌గా సింగిరెడ్డి అఖిల్

*రఘునాథపల్లి, డిసెంబరు 20 (ప్రభాతవార్త) :*

2017లో బీటెక్ మెకానికల్ నుండి పట్టభద్రుడైన జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామానికి చెందిన సింగిరెడ్డి అఖిల్ 2017లోనే పోటీపరీక్షల పోటీ పరీక్షలపట్ల ఆసక్తితో ప్రిపరేషన్ మొదలుపెట్టి సంవత్సర కాలంలోనే పోలీస్ నోటిఫికేషన్‌లో సబ్ ఇన్స్పెక్టర్ సివిల్ మూడు మార్కులతో మిస్ అయ్యాడు. అదే నోటిఫికేషన్లో సివిల్ కానిస్టేబుల్ గా ఎంపికై ఉమ్మడి వరంగల్ జిల్లాలో జాబ్ కొనసాగిస్తూ తన ప్రిపరేషన్ను కొనసాగించాడు. 2022లో రైల్వే గ్రూప్-డి పరీక్షలోను విజయం సాధించాడు. తర్వాత వచ్చిన 2022లో సబ్ ఇన్స్పెక్టర్ ఎగ్జామ్ ఈవెంట్స్ ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో తండ్రి మరణంవలన ఈవెంట్స్ హాజరు కాలేకపోయాడు అయినా పోటీ పరీక్షల పట్ల ఉన్న ఆసక్తితో మళ్లీ ప్రయత్నం కొనసాగించాడు తర్వాత వచ్చిన గ్రూప్ 1,2,3 పరీక్షలకు సన్నద్ధం అయ్యాడు 2025లో ప్రకటించిన గ్రూప్2 ఫలితాలలో కేవలం రెండుమార్కులతో గ్రూప్2 జాబ్ మిస్ అయ్యాడు. అదేవిధంగా ప్రకటించిన గ్రూప్-3 ఫలితాలలో సీనియర్ అకౌంటెంట్‌గా ఎంపిక అయ్యాడు. దీంతో స్నేహితులు, గ్రామస్తులు హర్షంవ్యక్తం చేశారు.

# సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారమహోత్సవానికి ముస్తాబవుతున్న జీపీలు

*బచ్చన్నపేట, డిసెంబరు 20 (ప్రభాతవార్త) :*

పంచాయతీ ఎన్నికల్లో విజయంసాధించిన సర్పంచులు ఈనెల 22న పదవీ బాధ్యతలు స్వీకరించడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. తొలి, మలిదశలో పంచాయతీ ఎన్నికలు ముగిసిపోగా బుధవారం తుదివిడత ఎన్నికలు నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికైన పంచాయితీ సర్పంచులు ఈనెల 22న అంతా ఒకేసారి పదవి బాధ్యతలు స్వీకరించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. దీంతో కొత్తగా ఎన్నికైన సర్పంచులు పంచాయితీ కార్యాలయాలను ముస్తాబు చేయిస్తున్నారు. కొన్నిచోట్ల సొంతంగా ఖర్చులతో పంచాయతీలకు రంగులు వేయిస్తున్నారు. కొత్తగా తాము పంచాయితీ సర్పంచ్ కుర్చీలో కూర్చునేందుకు ఫర్నిచర్ కూడా ఏర్పాటు చేయిస్తున్నారు. మునుపెన్నడూ లేనివిధంగా ఈసారి గ్రామపంచాయతీ సర్పంచ్ పదవులకు పోటీచేసిన వారు పెద్దమొత్తంలో ఖర్చు పెట్టారనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో, కొత్తగా ఎన్నికైన వారు సర్పంచ్ పదవీ బాధ్యతల స్వీకార కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించడానికి ఏమాత్రం ఖర్చుకు వెనుకాడడం లేదని విమర్శలు వస్తున్నాయి. చాలాచోట్ల ఈనెల 22న సర్పంచులు పదవి బాధ్యతలు స్వీకారాన్ని ఒక వేడుకగా నిర్వహించడానికి సన్నాహాలు ప్రారంభించారు. కేసముద్రం మండలంలోని చాలాచోట్ల పంచాయతీ కార్యాలయాలకు రంగులు వేయిస్తున్న దృశ్యాలు కనిపించాయి. అలాగే పంచాయతీలో సర్పంచ్ కుర్చీతోపాటు, వార్డు సభ్యులకు ప్రత్యేకంగా ఫర్నిచర్ ఏర్పాటు చేయిస్తున్నారు.




# కరెన్సీనోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని ఏపీ సీఎం చంద్రబాబుకు వినతి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఆర్బిఐ స్ఫూర్తి ప్రధాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కరెన్సీ నోట్లపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో ముద్రించాలని పార్లమెంట్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ని కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా పరశురామ్ మాట్లాడుతూ ఈ న్యాయమైన డిమాండ్‌కు మా సంపూర్ణ మద్దతు ఉంటుందని, ఈ అంశంపై



పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారన్నారు. కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించకపోవడం అంటే రాజ్యాంగాన్ని విస్మరించినట్టేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు కంఠ వేణు, సలహాదారులు తైకొండ శ్రీనివాస్, చంద్రహాస్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి కోసం ఖాళీ బిందెలతో మహిళల నిరసన

**-రోజులుగా మంచి నీరు**

**రాక ఇబ్బంది పడుతున్న ప్రజలు**

నర్సంపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త

మున్సిపల్ అధికారులు సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించకపోవడంతో శనివారం మున్సిపల్ కార్యాలయం నందు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేసినట్లు మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల అన్నారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ గత సంవత్సరం నుండి పలుచోట్ల మిషన్ భగీరథ పైప్లైన్ లీకేజీలు ఉన్నాయని, కొన్ని ఇళ్లకు మిషన్ భగీరథ పైప్లైన్ కనెక్షన్స్ ఇవ్వలేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పైప్ లైన్ లీకేజ్ మరమ్మతులు చేయాలని,ఇళ్లల్లోకి పైప్లైన్ కనెక్షన్స్ లేని వారికి కొత్త కనెక్షన్ ఇచ్చి,ట్రయల్ రన్ చేయాలని కోరడం జరిగిందని అన్నారు.కానీ ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యంతో మిషన్ భగీరథ పైప్లైన్ మరమ్మతులు చేయకుండా పాత



నల్ల నీరు పైప్ లైన్ బంద్ చేసి మిషన్ భగీరథ నల్ల నీళ్లు విడిచిపెట్టగా నీళ్లు వృధాగా రోడ్లపైనే పోవడం జరుగుతుందని, నీళ్లు ఇళ్లల్లోకి రావడం లేదని అన్నారు.ఈ విషయాన్ని మున్సిపలకి, అసిస్టెంట్ ఏఈ దృష్టికి తీసుకెళ్లిన నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని వీధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.కానీ గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ, మిషన్ భగీరథ పథకాన్ని ముందుకు తీసుకువెళ్లడంలో విఫలమయ్యారని అన్నారు.ఇప్పటికైనా అధికారులు 1వ వార్డును సందర్శించి ఎక్కడైతే మిషన్ భగీరథ లీకేజీలు ఉన్నాయో పూర్తిస్థాయిలో లీకేజీ మరమ్మతులు చేసి..ఇళ్లల్లోకి పైప్ లైన్ కనెక్షన్స్ లేనివారికి..కొత్త కనెక్షన్స్ ఇచ్చి 1వ వార్డు ప్రజలకు పూర్తిస్థాయిలో మంచినీరు అందించే విధంగా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎండి అబ్దుల్ పాషా, దంచనాదుల సతీష్, కూరపాటి క్రిస్టఫర్,సంకినేని హనుమంతరావు, దంచనాదుల రాజు,మొగిలిచర్ల లక్ష్మి, భూక్య మంజుల, భూక్య సునీత, జాటోత్ విజయ,నల్లబెల్లి మంజుల, లౌడియ విజయ,ఎండి గౌస్య బేగం,ఎండి కౌసర్,ఎండి హసీనా,ఎండి జరీనా, ఎండి సాజియా,ఎండి నూర్, జాటోత్ రమేష్,ఎండి సర్వర్, బోడ శివరామకృష్ణ , శ్రీ పెల్లి రమా, మల్యాల నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పంటలను పరిశీలించిన గీతాంజలి విద్యార్థులు

నర్సంపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త



పట్టణంలోని గీతాంజలి ప్రైమరీ పాఠశాల విద్యార్థులు శనివారం వ్యవసాయ పంటలను పరిశీలించారు. డిసెంబర్ 23న ప్రపంచ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని గీతాంజలి ప్రైమరీ పాఠశాల విద్యార్థులు నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని మాదన్నపేట, నాగుర్లపల్లి గ్రామాలలో వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా కూరగాయల పంటలను, మిర్చి తదితర పంటలను విద్యార్థులు పరిశీలించి అవి సాగు చేసే విదానాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి లో పంటల పరిశీలన కు వెళ్లిన విద్యార్థిని , విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పంట చేనులో కలియ తిరిగారు. గ్రామం నుంచి ఎడ్ల బండ్ల పై ప్రయాణం చేసి, పంట చేను వద్ద ట్రాక్టర్ పై విద్యార్థులు కూర్చొని ఆనందం గడిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు చిన్నారుల వ్యవసాయ క్షేత్రంలో నే గడిపారు. ఈ సందర్భంగా గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వేముల పల్లి సుబ్బారావు మాట్లాడుతూ డిసెంబర్ 23 న రైతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తు గా విద్యార్థులకు వ్యవసాయ పంటల పరిశీలన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు చిన్న తనం నుంచే వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు, రైతు ల ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ మిధున్, గుడిపాటి సౌజన్య, ఫీల్డ్ విజిట్ ఇంచార్జిలు ఆస్య , నూకల నాగ లక్షీ , ఉపాధ్యాయిని లు కుండె అనిత, శ్రీలక్ష్మి, కావ్య, యాంకి ,దేవిక, రాధిక పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వాకింగ్ ర్యాలీ

నర్సంపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త



పట్టణంలో క్రైస్తవ సోదరులు బైబిల్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వాకింగ్ ర్యాలీ నిర్వహించారు. సిఎస్ఐసి ఏరియా పాస్టర్స్ సంఘం వారు నిర్వహించినా క్రిస్మస్ వాకింగ్ ర్యాలీలో బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్ పాల్గొని మాట్లాడారు. ప్రీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా క్రైస్తవ మతస్తులు సంయుక్తంగా నిర్వహించిన క్రిస్మస్ వాకింగ్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని ముందస్తు క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రతినిధులు, క్రైస్తవ మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో 37వరోజు మహా అన్నప్రసాద వితరణ

నర్సంపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త



శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొంఢ మాధవ శంకర్ ఆధ్వర్యంలో 37వ మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న అన్న ప్రసాద వితరణ బాధ్యులు మల్యాల సోమయ్య కుమారులు మల్యాల విద్యాసాగర్, రమేష్, అశోక్ కుమార్, శివకుమార్, కొత్తకొండ శ్యామ్, రాజు, సాహిత్య, మేఘన, రాస మల్ల రాజేష్, శృతి, రాస మల్ల రాజేష్, శృతి, భార్గవ ఇండస్ట్రీస్ శనిగరం వాస్తవ్యులు వేల్పుల దుర్గ కుమారస్వామి కూతురు వర్షిని జన్మదినం, గోరంటల విష్ణు ప్రసాద్ కీర్తన, తోట సింధు మల్లికార్జున్, కర్నాటి భానుమతి వెంకటేశ్వర్లు లు ఆలయ చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు స్వీకరించి ధరించి శిరస్సుపై ప్రసాద నైవేద్యం స్వీకరించి ప్రదక్షిణలు చేస్తూ పదినెట్టాంబడి పై చేతులు వెలిగించగా టెంకాయల సమర్పించి ఆలయ అర్చకులు శివాంకిత్ పూజ జరుపగా హారతులు నైవేద్యం స్వామివారికి సమర్పించగా భక్తులు మహా అన్నదాన ప్రసాద వితరణ స్వీకరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు శింగిరికొంఢ మాధవ శంకర్, బండారుపల్లి చెంచారావు, వజిన పెల్లి శ్రీనివాస్, మల్యాల రాజు, శ్రీరాముల శంకరయ్య, ప్రతాపని శ్రీకాంత్, సంతోష్, బాదం విజయ్, కార్తీక్, మల్యాల సదానందం, దేశి రాము, కే. రాయ్ సాబ్ ఆలయ కమిటీ సభ్యులు మాలదార స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ శాఖ ఆధ్వర్యంలో ఫైర్ అవేర్నెస్ ప్రోగ్రాం

చెన్నారావుపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త



మండలంలోని పాపయ్యపేట, ఎల్లయ్య గూడెం గ్రామాలలో, అటవీశాఖ వారి ఆధ్వర్యంలో శనివారం ఫైర్ ఎవర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నిప్పు ద్వారా చెట్లను కాల్చడం అడవులకు మంటలు వ్యాపించడం, వాటి ద్వారా మానవాళికి జరిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. వీటివల్ల ఎలాంటి నష్టాలు వస్తాయో ఫారెస్ట్,ఎస్ హెచ్ ఓ,హరిత, బీట్ ఆఫీసర్ వివరించారు. ఈ కార్యక్రమంలో మర్రి మల్లయ్య బానోతు సాలమ్మ, కత్తి ఆయిల్ మల్లు, గోపగాని లచ్చమ్మ, పల్లె సతీష్, పాల మల్లేష్, ఉప్పరి స్వామి, చిట్టి శీను తదితరులు పాల్గొన్నారు.




## చదువు ద్వారానే భవిష్యత్తుకు బంగారు బాట

**లీడ్ గ్రామీణ గ్రంథాలయాల**

**వ్యవస్థాపకుడు, విద్యావేత్త కాసుల రవికుమార్**

నర్సంపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త



లీడ్ లైబ్రరీ ఆధ్వర్యంలో బ్లూమ్ విత్ బుక్స్ వారి సహకారంతో నర్సంపేట పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో పుస్తకాల బహుకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి లీడ్ గ్రామీణ గ్రంథాలయాల వ్యవస్థాపకులు కాసుల రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పుస్తకమే మనిషికి నిజమైన మిత్రుడు అని, చదువుతోనే ఆలోచనా శక్తి పెరుగుతుంది, భవిష్యత్తుకు బాటలు వేయబడతాయి అని పేర్కొన్నారు. విద్యార్థినులు పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. గతంలో ఈ పాఠశాలకు అందించిన పుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చదువుల్లో మంచి ప్రతిభ కనబరుస్తుందువల్ల వారికి మరిన్ని పుస్తకాలను అందజేసినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి రాజేశ్వరి, లైబ్రేరియన్ అనూష, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అద్దె బస్సు డ్రైవర్ల యూనియన్ నర్సంపేట డిపో అధ్యక్షుడిగా నల్ల శ్రీను

నర్సంపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త





ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ల యూనియన్ నర్సంపేట డిపో అధ్యక్షుడిగా సంగెం మండలం వంజరపల్లె( మచ్చాపూర్) గ్రామానికి చెందిన నల్ల శ్రీనివాస్ ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. శనివారం స్థానిక నర్సంపేట పట్టణంలో ఆర్టీసీ నర్సంపేట డిపోలో పని చేస్తున్న అద్దె బస్సు డ్రైవర్లు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో అద్దె బస్సు డ్రైవర్ల నర్సంపేట డిపో యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిపో అధ్యక్షులుగా నల్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కందికొండ రాజు, కార్యదర్శి కట్ల ప్రశాంత్, కోశాధికారి ఎరుకల రాజు, సహాయ కార్యదర్శి కరిమిళ్ళ సంపత్ రావు, సోడ రంజిత్ కుమార్, నకినబోయిన శ్రావణ్, తాబేటి రఘు, పంజాల దేవేందర్ కార్యవర్గ సభ్యులు మాలోతు హరిలాల్, బొబ్బల మురళి, అర్వానపల్లి వెంకటేశ్వర్లు, బొడ్డు రవీందర్, భూక్య భాస్కర్, ఓర్సు వంశీ నూతన కమిటీ కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. నర్సంపేట డిపోలో మొత్తం అద్దె బస్సులు 36 ఉన్నాయి. అందులో ఆర్డినరీ బస్సులు 20, ఎక్స్ ప్రెస్ బస్సులు 16... ప్రస్తుతం రవాణా సౌకర్యం కల్పిస్తున్నాయి. ఈ 36 బస్సుల మీద అద్దె బస్సు డ్రైవర్లు సుమారుగా 80 మంది విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డిపో అధ్యక్ష, కార్యదర్శులు నల్ల శ్రీనివాస్, కట్ల ప్రశాంత్ మాట్లాడుతూ... ఎన్నో నమ్మకంతో మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు తోటి అద్దె బస్సు డ్రైవర్లకు కృతజ్ఞతలు చేశారు... యూనియన్ బలోపేతం కోసం నిరంతరం పాటు పడతామని వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత మహాలక్ష్మి పథకం కోసం బస్సు డ్రైవర్లు కష్టపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. తమపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఉపయోగకారిగా ఉండాలని వారు అన్నారు.

# దుమ్ము భరించలేము మా ఇండ్లను సేకరించాలి

**-ఓపెన్ కాస్ట్ గనిలో భూ నిర్వాసితుల ఆందోళన**

మల్హర్‌రావు, డిసెంబర్ 20, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామంలో టీఎస్ జెన్కో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉపరితల బొగ్గు గనుల డేంజర్ జోన్‌లోని ఇండ్లను





సేకరించి సురక్షి త ప్రాంతాలకు తరలించాలని కోరుతూ భూ నిర్వాసితులు గనిలో ఆందోళనకు దిగారు. దీంతో గని కార్యకలాపాలకు ఆటంకం ఏర్పడింది. విషయం తెలుసుకున్న మైన్ ఉన్నత అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రజలకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ ను కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పడంతో నిర్వాసితులు ఆందోళన విరమించారు. దీనిపై భూ నిర్వాసిత ప్రజలు మాట్లాడుతూ..డేంజర్ జోన్ లో నివసిస్తున్న తమకు గని నుండి వచ్చే దుమ్ము ధూళితో తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని బ్లాస్టింగ్ దాటికి ఇండ్లు సైతం దెబ్బతింటున్నాయని వివరించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమను సురక్షి త ప్రాంతాలకు తరలించాలని లేనియెడల ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## బాధితున్ని పరామర్శించిన బిజెపి మండల అధ్యక్షుడు

చిట్యాల, డిసెంబర్ 20 ప్రభాతవార్త:

మండలంలోని ఎల్లేటి రామయ్య పల్లి గ్రామానికి చెందిన పల్లెవేణి రమేష్ అనే రైతు ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి ఇటీవల పత్తి దగ్ధమైంది. విషయం తెలుసుకున్న బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అగ్ని ప్రమాదం సంభవించిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అగ్ని ప్రమాదం లో పత్తి దగ్ధమైన బాధిత రైతుకు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు కంచ కుమారస్వామి, చింతల రాజేందర్, కేం సారపు ప్రభాకర్ తదితరులు ఉన్నారు.



## సర్పంచ్ దంపతులను సన్మానించిన అయ్యప్ప స్వాములు

చిట్యాల, డిసెంబర్ 20 ప్రభాతవార్త:



చిట్యాల సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన తౌటం లక్ష్మి అంతయ్య దంపతులను ఆశీర్వదించి ,అయ్యప్ప స్వాములు శాలువాలతో ఘనంగా సన్మానించారు. సీనియర్ గురు స్వామి సాదా సదానందం ఆధ్వర్యంలో సర్పంచ్ దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు తాటిపల్లి శ్రీనివాస్, చిలుకల తిరుపతి, గుండా మణికుమార్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం కృషి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**
**రూ 90 లక్షల సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన**
**నెరవేరుతున్న మండల కేంద్ర ప్రజల కల**

చిట్యాల, డిసెంబర్ 20 ప్రభాతవార్త:



రోడ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థుల సౌకర్యార్థం రూ20 లక్షల సి ఆర్ ఆర్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేశారు. అలాగే దశాబ్దాల కాలంగా మండల కేంద్ర ప్రజలు ఎదురుచూస్తున్న పోచమ్మ గుడి నుండి చలి వాగు స్మశాన వాటిక వరకు రూ 70 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లాంఛనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ స్కూల్ ను సందర్శించిన సందర్భంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఏ కరువు పెట్టారు. విద్యార్థుల సౌకర్యార్థం రూ20 లక్షల సి ఆర్ ఆర్ నిధులను మంజూరు చేయించి ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. విద్యార్థులు వసతి గృహాలను చదివినియోగం చేసుకుని, క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు. మండల కేంద్రానికి చెందిన గ్రామస్తులంతా వర్షాకాలంలో అంత్యక్రియల కోసం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లుగా తమ దృష్టికి పలుమార్లు గ్రామస్తులు తీసుకువచ్చారని తెలిపారు. దశాబ్దాల కాలంగా గ్రామస్తులు, రైతులు ఇబ్బందులు పడినట్లు గుర్తించి , సమస్యను పరిష్కరించాలని రూ 70 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని చెప్పారు. ప్రజల సమస్యలను తీర్చేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుందని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలుపరుస్తున్నట్లు చెప్పారు. ప్రజా సంక్షేమంతో పాటు, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి రెండేళ్లలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజాదరణ పొందారని పేర్కొన్నారు. సిసి రోడ్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించి, నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, ఎంపీడీవో జయశ్రీ, పి ఆర్ డి ఈ లు వెంకటేశ్వర్లు, రవికుమార్, ఏ ఈ అరుణ, పంచాయతీ కార్యదర్శి రవికుమార్, మండల పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, టౌన్ అధ్యక్షుడు గంగాధరి రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, జిల్లా, మండల నాయకులు చిలుకల రాజ కొమురయ్య, దొడ్డి కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ లు కటుకూరి పద్మ నరేందర్, దెబ్బేట అనిల్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొక్కుల సదానందం, గుర్రపు తిరుపతి, లక్ష్మణ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, దెబ్బేట రవి, ఏలేటి రామయ్య పల్లి సర్పంచ్ కోడారి అశోక్, మండల యూత్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ అల్లం రాజు, మహిళా నాయకురాలు తోగరు జ్యోతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**జయశంకర్ వార్త**
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## బొబ్బిలి రాజును సన్మానించిన గడ్డం క్రాంతి

మల్హర్‌రావు, డిసెంబర్ 20, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్ల మేజర్ గ్రామపంచాయతీకి ఇటీవల జరిగిన ఎన్నికలలో ఉప సర్పంచ్‌గా ఎన్నికైన బొబ్బిలి రాజు గౌడ్‌ను మండల యూత్ అధ్యక్షుడు, చిన్న తుండ్ల గ్రామ సర్పంచ్ గడ్డం క్రాంతి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఇరువురు ప్రజా ప్రతినిధులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లారం గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రవి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులను పూర్తిచేయాలని ధర్నా

**ఏడాదిగా నిలిచిపోయిన రహదారి పనులు**
**రేగొండ మండలం రేపాక గ్రామస్తుల ఆందోళన**

రేగొండ డిసెంబర్ 20 :

కాంట్రాక్టర్ అలసత్వం, అధికారుల నిరక్ష్యం మూలంగా ఎప్పుడో పూర్తి కావాల్సిన రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ఎప్పుడూ అధికారులను నిలదీసిన ఇప్పుడు అప్పుడు అంటూ దాటవేస్తున్నారు. దీంతో ప్రయాణం నరకయాతనంగా మారిందని మండలంలోని రేపాక గ్రామస్తులు ఆందోళనకు దిగారు. శనివారం మండలంలోని చిట్యాల రేగొండ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. గత మూడేళ్ల క్రితం రేపాక బస్టాండ్ నుండి కానిపర్తి వరకు రోడ్డు నిర్మాణం కోసం కాంట్రాక్టర్ పనులను చేపట్టాడు. రోడ్డుపై కంకర పోసి వదిలేశాడు. గత ఏడాది క్రితం పనులు నిలిచిపోయాయి. అప్పటినుండి వాహనాలు వెళ్లేటప్పుడు వచ్చేటప్పుడు దుమ్ము దులి లేచి ఇండ్లపై పడుతుండడంతో గ్రామస్తులు విశ్వాస కోతవాదులకు గురవుతున్నారని ఆందోళన చేదుతున్నారు. దీంతో గ్రామస్తులు వెంటనే రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలని నినాదాలు చేస్తూ గంటపాటు రాస్తారోకో నిర్వహించారు. కొంతమంది గ్రామస్తులు మాట్లాడుతూ తమకు సిసి రోడ్డు వద్దని, నాణ్యమైన తారు రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే స్పందించకుంటే రెండు రోజుల్లో రేగొండ మండల కేంద్రంలో భారీ ఎత్తున నిరసన వ్యక్తం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.




# జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పేరు మార్పు హేయమైన చర్య

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్20,ప్రభాతవార్త:




జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం పేరు మార్పు హేయమైన చర్య అని చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో ఇది ఒక భాగం అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అజయ్‌సారథిరెడ్డి, బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల వెంకన్నలు అన్నారు. శనివారం స్థానిక మహాత్మగాంధీ విగ్రహం ఎదుట మాస్కులతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి సర్కార్ మహాత్మగాంధీ పేరు మార్చడం చరిత్రలో చీకటిరోజుగా అభివర్ణించారు. దేశ స్వాతంత్ర్యాన్ని, రాజ్యాంగాన్ని అవమానించే విధంగా చేస్తున్న బిజెపి చర్యలను ప్రజలంతా ఖండించాలన్నారు. కేంద్రంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న మోడీ పాలనను ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారన్నారు. గాంధీ పేరును యదావిదిగా ఉంచాలని లేనియెడల దేశవ్యాప్త ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, తండ సందీప్, కొమ్ము నారాయణ, వెలుగు శ్రావణ్, కేదాసు రమేష్, జలగం ప్రవీణ్, అశోక్, చిరంజీవి, శంకర్, శ్రీనాథ్, శ్రీకాంత్, కుమార్, రాజు, పాల్, భద్రయ్య, నాగార్జున, వెంకటేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**-ఎమ్మెల్యే మురళినాయక్**

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్20,ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాద్యమని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. పట్టణంలోని శనిగపురం రోడ్డు మీదుగా ఫాతిమా స్కూల్ నుండి కేసముద్రం రోడ్డుకు కలిపేందుకు లింకురోడ్డు నిర్మాణానికి మున్సిపాలిటి అభివృద్ధి ఫండ్ నుండి రూ.50లక్షలు కేటాయించినట్లు తెలిపారు. శనివారం సంబందిత స్థలాన్ని పరిశీలించారు. స్థల పరిశీలనకు సహకరించిన ఫాతిమా స్కూల్ యాజమాన్యాన్ని ప్రశంసించారు. గత పదేండ్లలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ప్రజల అభివృద్ధే ద్యేయంగా పార్టీ పనిచేస్తుందని తెలిపారు. తహశీల్దారు, డిఈ, ఫాతిమా స్కూల్ యాజమాన్యం, జిల్లా, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు ఇంటి నుండే యూరియాను బుక్ చేసుకోవచ్చు

**-వ్యవసాయ అధికారి రాజు**

బయ్యారం,డిసెంబర్20,ప్రభాతవార్త:




రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన యాప్ ద్వారా రైతులు ఇంటి నుండే యూరియాను బుక్ చేసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి రాజు తెలిపారు. శనివారం కందిపంట క్షేత్ర దినోత్సవం సందర్భంగా కందిపంట సాగు విస్తీర్ణం పెంచడానికి రైతులు కృషిచేయాలని డాక్టర్ దిలీప్, ప్రొగ్రాం కోఆర్డినేటర్, శాస్త్రవేత్త క్రాంతి రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం ఏవో రాజు మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ సాగు విస్తీర్ణం పెంచడానికి రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం మండలంలోని పెత్తాళ్లగడ్డ, బయ్యారం గ్రామాల్లో క్షేత్ర సందర్శన చేశారు. ఈ క్షేత్ర సందర్శనలో వరి నారు దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మొక్కజొన్న పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వరకొయ్యిలను కాల్చకుండా రైతులకు అవగాహన కల్పించారు. ఏఈవోలు ఫయాజ్, నాగరాజు, అఖిల్, తేజస్వి, రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి బిల్లును ఉపసంహరించుకోవాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్,డిసెంబర్20,ప్రభాతవార్త:




జాతీయ గ్రామీణ ఉపాధిహామి చట్టాన్ని నీరుగార్చి పథకంగా మార్చి జాతిపిత మహాత్మగాంధీని అవమానించే రీతిలో పేరు మార్చి నిధులను దారి మళ్లించాలని చూస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ విమర్శించారు. శనివారం స్థానిక గాంధీజి విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 20ఏళ్లు ఈ చట్టం కార్మికులకు ఉపాధి చూపుతుందన్నారు. ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్రపూరితంగా వ్యవహరించి పథకంగా మార్పు చేస్తుందన్నారు. ఉపాధి పని దినాలు పెంచినప్పుడు నిధులు ఎందుకు పెంచలేదని ప్రశ్నించారు. సుప్రింకోర్టు చట్టం ప్రకారం ఉపాధిహామి పని కూలీలకు 200రోజులు పని కల్పించాలని, రోజుకు 600వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజలంతా ముక్తకంఠంతో ఈ పథకాన్ని, బిల్లును వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూర్నపు సోమయ్య, ఆకుల రాజు, అలువాల వీరయ్య, సమ్మెట రాజమౌళి, సీతారాంనాయక్, రావుల రాజు, కుమ్మరికుంట్ల నాగన్న, యాకయ్య, హేమానాయక్, వెంకన్న, భాగ్యమ్మ, తోట శ్రీనివాస్, వెంకన్న, గౌని వెంకన్న, రజాక్, శ్రీను, లాలయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామి పేరు మార్పును ఉపసంహరించుకోవాలి

బయ్యారం,డిసెంబర్20,ప్రభాతవార్త:




జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం పేరు మార్పును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించు కోవాలని ఏఐకెఎంఎస్ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్‌మోర్చ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మండలంలోని వెంకట్రాంపురంలో శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధిహామి పథకం పేరు మార్పు చేస్తూ 40శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వాలను భరించాలని తీసుకొచ్చిన బిల్లు, కేంద్ర విద్యుత్ సవరణ బిల్లు, విత్తన చట్ట బిల్లులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతాంగ సమస్యలు పరిష్కరిస్తామని లిఖితపూర్వకంగా ఇచ్చిన హామిలు అమలుచేయకుండా వాటి అమలుకై పోరాడుతున్న రైతాంగ ఉద్యమాలను అనిచివేయడం దారుణమన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు నిర్వహించల్సిన అవసరం ఉందన్నారు. రామచంద్ర మురళి, బొల్లం సోమక్క, రాజు, ప్రభాకర్, బిక్షం, నర్సింహరావు, వీరయ్య, వెంకటమ్మ, సాయమ్మ, రత్న, సమ్మక్క, భుజంగం, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత న్యాయ సహాయాన్ని ఉపయోగించుకోవాలి

**-సీనియర్ సివిల్ జడ్జి శాలనీ**

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్20,ప్రభాతవార్త:

అర్హులైన వారు ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జి శాలినీ అన్నారు. శనివారం న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సంబందిత గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సివిల్ జడ్జి మాట్లాడుతూ సామాజిక, ఆర్ధిక, ఇతర కారణాల చేత చట్టపరమైన హక్కులను సాదించుకోలేని పరిస్థితిలో న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందించబడుతుందని తెలిపారు. ఈ సమాచారాన్ని ప్రజల్లోకి విస్తృతంగా చేరవేయాలనే ఉద్దేశ్యంతో జిల్లా కేంద్రంలోని ఆటోలపై గోడపత్రికను అంటించి ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎవరికైనా న్యాయ సహాయం అవసరం అయితే టోల్ ఫ్రీ నెంబర్ 15100ను సంప్రదించాలన్నారు. బాల్య వివాహాలను నిరోదిద్దామని, చట్టపరమైన అవగాహనతో దేశాన్ని ప్రగతిపథంలో నడిపిద్దామని పిలుపునిచ్చారు. జూనియర్ సివిల్ జడ్జి స్వాతిమురారి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కృష్ణతేజ్, టౌన్ సీఐ గట్ల మహేందర్‌రెడ్డి, ట్రాఫిక్ ఎస్సై అరుణ్ కుమార్, ఆటో యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## మీ సొమ్ము.. మీ హక్కు

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



క్లైమ్ చేసుకొని ఆస్తుల పరిష్కారం కోసం మూడు నెలలు మీ సొమ్ము.. మీ హక్కు నినాదంతో ప్రచారం నిర్వహించనున్నట్లు జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పౌరులు తమ క్లెయిమ్ చేయని బ్యాంకు డిపాజిట్‌లు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్స్, ఇన్సురెన్స్ సొమ్మును సులభంగా పొందేలా చేయడమే ఈ ప్రచార ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. క్లెయిమ్ చేయని ఆర్థిక ఆస్తులకు సంబందించిన అసలైన వారసులు, అవసరమైన పత్రాలతో తమ బ్యాంకులు, ఇతర సంస్థలను సంప్రదించి ఈ ప్రచారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిభిరంలో పాల్గొన్న సంస్థలు స్టాళ్లను ఏర్పాటు చేసి వినియోగదారులకు సేవలు అందించాలని, అర్హులైన క్లెయిమ్ దారులకు సెటిల్మెంట్ పత్రాలను పంపిణి చేశారు. ఈ శిభిరంలో ఎస్‌ఎల్‌బిసి అసిస్టెంట్ మేనేజర్ శ్రీహరి, ఏఎన్‌వి సుబ్బారావు, ఎస్‌బిఐ రీజినల్ మేనేజర్ చైతన్య, లీడ్ బ్యాంక్ మేనేజర్ యాదగిరి, ఆయా బ్యాంకుల ప్రతినిధులు, ఇన్సూరెన్స్ కంపెనీలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు వినియోగిస్తే కఠిన చర్యలు

**-టౌన్ సీఐ మహేందర్‌రెడ్డి**

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్20,ప్రభాతవార్త:



మత్తు పదార్థాలను వినియోగించినా, సరఫరా చేసిన కఠిన చర్యలు తప్పవని మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి అన్నారు. జిల్లా ఆదేశాల మేరకు, డిఎస్పి సూచనల ప్రకారం శనివారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్, రైల్వేస్టేషన్, ఎఫ్‌ఆర్‌వో సెంటర్, ఎమ్మార్వో సెంటర్ తదితర షాపుల్లో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పట్టణంలో డ్రగ్స్, గంజాయి, మత్తుపదార్థాలు కలిపిన చాక్లెట్లు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి నిర్మూలనలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. యువత తాత్కాలిక ఆనందం కోసం జీవితాలను నాశనం చేసుకోవద్దని, గంజాయి రహిత జిల్లా లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. గంజాయి రవాణి, వినియోగంపై ఎలాంటి అనుమానం వచ్చినా తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908కు సమాచారం అదించాలని తెలిపారు. డాగ్‌స్క్వాడ్ సిబ్బంది శివరాజ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 'మారుమ్రోగిన అయ్యప్పనామం'

**స్వామియే శరణం,శరణు...శరణు**

**అయ్యప్పలతో రంగనాయకస్వామి ఆలయ ఆవరణం సందడి**

**అయ్యప్ప ఊరేగింపు,నగర సంకీర్తనలు గ్రామంలో అధ్యాత్మికం**

**మండల కేంద్రంలో మహాపడి పూజ,అయ్యప్పల సందండి**

నెల్లికుదురు,డిసెంబర్ 20,ప్రభాతవార్త

**దీక్ష,మాల,నియమాలు ః**

అయ్యప్ప భక్తులు కార్తీకమాసం నుండి మార్గశిర,పుష్యమాసాల వరకు ధృడమైన నియామాలను ఆచిరిస్తూ,ఇష్టమైన సౌకాల్యను సైతం పరిత్యజిస్తూ,మద్య,మాంస,దూపమానం లాంటి వ్యసనాలకు దూరంగాఉంటూ,స్వామి చింతనలో స్వామి భక్తులతో సమయం గడుపడం.సాత్విక జీవనం అవలంబించడం ఈ దీక్షలో ముఖ్య లక్షణాలు.వీరి ధినచర్య తెల్లారు ఝూమున్నే లేచి చన్నీటి స్నానం చేయడంతో మొదలౌతుంది.నల్లని వస్త్రాలు,తులసిమాల ధరించి,నుదుటి వీభూతిపై గంధం బొట్టు ధరిస్తారు.ప్రతి రోజులు ఎక్కువ బాగం పూజ,భజనాది కార్యక్రమాలతో గడుపుతారు,కటికనేలమీద పడుకుంటారు,దుర్భాషలకు దూరంగా ఉంటూ,స్వామి ధీక్షలో ఉన్న అందరినీ స్వామి అని సంబోదిస్తారు.ఇలా ఒక మండలం (41రోజుల)పాటు నియమాలతో గడుపుతూ అయ్యప్పస్వామి దీక్షను కొనసాగిస్తారు.

ధీక్ష తీసుకోవాల్సిన భక్తులు గురుస్వామి(6సార్లు మాలవేసిన సీనియర్ స్వామి) వద్ద నుండి ఉపదేశంలో మాలను ధరిస్తాడు.మాలధారణ అనంతరం తన శరీరాన్ని భగవంతుని అంకితం చేయాలి.తమకు కనపడే ప్రతి ఒక్కరిని స్వామి ప్రతి రూపాలుగా భావించాలి.అయ్యప్ప శరణుఘోషను విడువకూడదు,నిత్యం భజనల్లో పాల్గొనాలి.

**అయ్యప్పపూజ విధానం ః**

శ్రీవిఘ్నేశ్వర అన్నపూజ,శ్రీవిఘ్నేశ్వర అక్టోతరశత నామావళి,శ్రీసుబ్రహ్మన్యేశ్వర స్వామి పూజ,అక్టోతరశతనా మావళి,అయ్యప్పస్వామి అన్నపూజ, అయ్యప్పస్వామి అక్టోతరశతనామావళి, అయ్యప్పస్వామి శరణుఘోష పూజ.

**ఇరుముడి ః**

రెండు అరలున్న మూట భక్తులు నెత్తిన పెట్టుకుని మోసుకపోతుంటారు.ఇరుముడిలో టెంకాయలు,వక్కలు,తమలపాకులు, నాణాలు,పసుపు,గంధంపొడి,విభూతి,పన్నీరు,బియ్యం,అటుకులు,మరమరా లు,బెల్లం/అరటిపళ్ళు,కలకండ,అగరవత్తులు,కర్పూరం, మిరియాలు,తేనె, ఎండుద్రాక్ష,తువ్వాలను పెట్టుకుంటారు.వస్తువులను ఇరుముడిగా కట్టుకునే విధానాన్ని'కెట్టువీరా'లేదా'పల్లికెట్టు' అంటారు.

**స్వామివారి పడిపూజ ః**

పడి అంటే 18,ఐతే పద్దెనిమిది మెట్లలో18 దైవ రూపాలతోకూడిన అయ్యప్ప అరాధన.

**హరిపరాసనం ః**

అయ్యప్పపడి పూజలో "హరిపరాసనం"లేదా"శ్రీహరిహారత్మాజాష్టకం"గానం చేయడం సంప్రదాయకం.శబరిమలై ఆలయంలో రాత్రిపూట మందిరం మూసేముందు ఈ స్త్రోత్రాన్ని పాడుతారు.ఈ శ్లోకం అయ్యప్పలకు రాత్రి పడుకునే మందు అయ్యప్పలకు జోలపాటలాంటిది.ఈ శ్లోకం తరువాత స్వామి శరణం అని చెప్పుకొవద్దని చెబుతారు.ఈ స్తోత్రంలో 8 శ్లోకాలున్నాయి.అందులో మెదటిది

హరిపరానసమ్ విశ్వమోహానమ్
హరితదీశ్వరమ్ ఆరాద్యపాదుకమ్
అరివిమర్దనమ్ నిత్యవర్తనమ్
హారిహారాత్మకం దేవమాశ్రయే
శరణమయ్యప్పా స్వామి శరణమయ్యప్ప
శరణమయ్యప్పా స్వామి శరణమయ్యప్ప

**భక్తుల శబరిమలై యాత్ర ః**

దీక్ష స్వీకరించి నియమాలతో మండల గడిపిన భక్తులు శబరిమలై యాత్ర చేస్తారు.ఈ దీక్ష స్వామి సన్నిధానంతో ముగిస్తుంది.శబరిమలై కేరళలోని పత్తినంతిట్ట జిల్లాలో పశ్చిమ కనుమల్లో సహ్యాద్రి పర్వత శ్రేణుల ప్రాంతం కిందికి వస్తుంది. ఇది సముద్రమట్టానికి 3వేల అడుగుల ఎత్తులో దట్టమైన అడవులు 18కొండల మద్య కేంద్రీకృతమై ఉంటుంది.ఈ యాత్ర నవంబర్ నెలలో మెదలై జనవరి నెలలో ముగుస్తుంది.మండలపూజ (నవంబర్17న) మకరవళక్కు (జనవరి 14న) జరుగుతాయి.కేవలం జనవరి 14న మాత్రమే మకరజ్యోతి దర్శనమిస్తుంది,ఇదే ప్రత్యేకం.

**ఎరుమేలీతో శబరిమలై యాత్ర మొదలు ః**

శబరిమలై యాత్ర ఎరుమేలీతో మొదలౌతుంది.ఎరుమేలీలో "వావరుస్వామి"ని భక్తులు దర్శించుకుంటారు(అయ్యప్ప పులిపాల కోసం ఆడవికి వెళ్ళినపుడు అతనిని అడ్డగించిన ఒక దొంగ అనంతరం స్వామి సన్నిహిత భక్తుడుగా మారాడు.అదే విదంగా ఎరుమేలీ వద్ద ఉన్న దర్మశాస్త్ర ఆలయంలో అయ్యప్పస్వామి దనుర్భాణాదారియై ఉంటాడు. ఇక్కడ వినాయకుని కూడ ఉంటాడు. ఈయనను కన్నెమాల గణపతి అంటారు.

**స్వామి భక్తుల పాదయాత్ర మొదలు ః**

కన్నెమాల గణపతి నుండి భక్తుల పాదయాత్ర మొదలౌతుంది.పాదయాత్రకు రెండు మార్గాలున్నాయి. ఒకటి పెద్దపాదం,రెండోవది చిన్నపాదం. పెద్దపాదం దట్టమైన అభయారణ్యాల మద్య ఉన్న కాలీ బాట. అయితే ఎత్తైనా కొండలు,లోయలు ఉండటంతో కాలిబాటలో నడిచివెళ్ళు భక్తులు పడిపోకుండా ఉండెందుగాను స్వామి శరణం అంటు స్మరించుకుంటు వెళ్తారు.ఇలా కాలిబాటన నడుచుకుంటూ వెళ్ళి పెరియానపట్టమ్,చెరియానపట్టమ్ అనే స్ధలాల గుండా దాటి పంబానదిని చేరుకుని పుణ్యాస్థానం ఆచరించి తిరిగి ఇక్కడికి 7కిలో మీటర్ల దూరంలో ఉన్న స్వామి సన్నిధానానికి చేరుతారు. మరోకటి చిన్నపాదం ఇక్కడికి బస్సులు వస్తాయి కనుక ఇక్కడి నుండి అతిసమీపంలో ఉన్న స్వామి సన్నిధానానికి చేరుతారు.

**సన్నిధానం ః**

భక్తులు పంబానదిలో పుణ్యస్థానాలు ఆచరించిన పిమ్మట ఇరుముడిని తలపై పెట్టుకుని అయ్యప్పశరణుఘోషతో నీలిమలై అనే కొండమార్గం ద్వార ప్రయాణిస్తారు.కన్నెస్వాములు తమతో తెచ్చిన ఒక బాణాన్ని దారిలో శరణ్‌గుత్తి అనే చోట ఉంచుతారు.ఇక్కడి నుండి అయ్యప్ప సన్నిదానికి కిలోమీటర్ మాత్రమే ఉంటుంది. సన్నిధానం వద్ద ఉన్న 18మెట్లను పదునెట్టాంబడి అంటారు. 18మెట్లను నమస్కరిస్తూ,శ్రోత్రాలు పఠిస్తూ మెట్లను ఎక్కుతారు.ఇలా స్వామిదర్శనం చేసుకున్న భక్తులకు మెక్షం లభిస్తుందంటారు.

**నెల్లికుదురులో అయ్యప్పల మహాపడిపూజ.....**

స్వామి శరణు..శరణుఘోషతో మార్మ్రోగించి భక్తులు

మండలకేంద్రం భస్టాండ్ సమీపంలోని శ్రీరంగనాయక స్వామి ఆలయంలో ప్రస్తుతం నూతనంగా ప్రవారిగోడ నిర్మాణంతో పాటు దేవాలయంలో పలు అభవృద్ధి నిర్మాణాలు జరుగుతున్న ఆలయ ప్రదేశంలో శనివారం నెల్లికుదురు అయ్యప్పభక్త సేవాసమతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాపడి పూజ కార్యక్రమం ఉదయం నుండి ప్రారంభమైన అయ్యప్ప నగరసంకీర్తన రథయాత్ర గ్రామంలోని వీధివీధుల గుండా తిరుగుచూ అయ్యప్ప భక్తులకు దర్శనమిచ్చాడు,అయ్యప్ప రథానికి వీధివీదిల్లోని భక్తులు టెంకాయలు,నీళ్ళారపోసి హరతి,కార్పురాలిచ్చి అయ్యప్ప స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం సూర్యస్థమయానంతరం ప్రారంబమైన మహాపడి పూజ కార్యక్రమంలో విశేషభక్తుల మద్య అత్యతం వైభవోపే తంగా,భక్తి శ్రద్ధలతో అయ్యప్ప మాలాదారులు,అయ్యప్పమంత్రోత్స వాల మద్య నియమనిత్యష్ణలతో,స్వాముల భక్తి భజనలతో పడిపూజ చుట్టు పరిసర ప్రాంతమంతా అయ్యప్పల ఆధ్యాత్మికత శరణుఘోషతో మారుమ్రోగింది.





# తొర్రూరు వార్త

## విద్యార్థులు అన్ని రంగాలలో రాణించి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి

నర్సింహులపేట,డిసెంబర్20 ప్రభాతవార్త

విద్యార్థులు అన్ని రంగాలలో రాణించి మంచి పేరు పఖ్యాతలు తీసుకురావాలని పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 565 మార్కుల కంటే ఎక్కువ తెచ్చుకుంటే విద్యార్థులను విమానంలో ఒక ప్రదేశానికి సొంత



ఖర్చులతో తీసుకెళ్తానని నర్సింహులపేట మండలం అజ్మీరాతండా గ్రామ పంచాయతీ కార్యదర్శి గంటసాత్విక్ అన్నారు.పుట్టినరోజు సందర్భంగా శనివారం మండలంలోని పెద్దనాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు స్టడీ అవర్ లో స్నాక్స్ కోసం రూ.12 వేలు అందించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జానకి సుమన మాట్లాడుతూ.. పుట్టినరోజు వేడుకలకు కొంతమంది అనవసరమైన ఖర్చులు చేస్తారని పంచాయతీ కార్యదర్శి సాత్విక్ ప్రభుత్వ పాఠశాల పిల్లలను ప్రోత్సహించడానికి ఉపయోగించడం అభినందనీయమన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యా బోధన జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం సికిందర్ ,రాజు,లచ్చు నాయక్, నాగేష్ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## దాతల ప్రోత్సాహం అభినందనీయం

## పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి

నర్సింహులపేట,డిసెంబర్20:

ప్రభాతవార్త దాతల ప్రోత్సాహం అభినందనీయమని నర్సింహులపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యుడు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రానికి చెందిన కడుదుల చంద్రయ్య అల్లుడు చెన్నం బిక్షపతి ఆర్థిక తోడ్పాటుతో పాఠశాల 1వ,2వ తరగతి లకు చెందిన విద్యార్థులకు స్కూల్ బ్యాగులను, పెన్నులను ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ .. విద్యను ప్రోత్సహించడానికి ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు సహాయపడటానికి దాతల ప్రోత్సాహం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పసునూరి శ్రీనివాస్,వేముల జగన్,వడ్లూరి వేణుగోపాల్,బొల్లి కృష్ణ,ఎనమల శ్రీనివాస్,బాధ యాకసాయిలు,అజ్మీరా మోహన్,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ కంచుకోట పేరు నిలిపారు..




## పార్టీ వ్యతిరేకులకు శాస్తి తప్పదు ..

## పాలకవర్గాలు అభివృద్ధికి అంకితం కావాలి..

### ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్

*గూడూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త*

జిల్లాలోనే గూడూరు మండలం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అన్న పేరును పంచాయితీ ఎన్నికల ద్వారా మరోసారి నిరూపించారని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ హర్షం వ్యక్తం చేశారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పంచాయితీ ఎన్నికల్లో గెలిచిన పాలకవర్గాలను అభినందించేందుకు శనివారం గూడూరులో నిర్వహించిన సన్మాన సభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. పంచాయితీ ఎన్నికల్లో మండలంలో మెజారిటీ పంచాయతీలు ఖిహస్తఖి గతం చేసుకోవడానికి కృషిచేసిన పార్టీ శ్రేణులను, అభ్యర్థులను ఎమ్మెల్యే అభినందించారు. అంతేకాకుండా పలు గ్రామాల్లో తమ ఉనికి కోసం జిమ్మికులు చేసిన పార్టీ వ్యతిరేకుల కుట్రలను తిప్పి కొట్టడంలో కూడా విజయం సాధించడం హర్షణీయమన్నారు. ఇప్పుడు గెలిచిన వారిలో దాదాపుగా ఎక్కువమంది కొత్త వారే ఉన్నందున పంచాయతీ పాలనపై అవగాహన పెంచుకోవాలని, పట్టును సాధించుకోవాలని కోరారు. నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ సమస్యలపై దృష్టి సారిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రధానంగా త్రాగునీరు, పారిశుద్ధం, రోడ్లు, వీధిదీపాల నిర్వహణ, ప్రజారోగ్యం వంటి అంశాల పట్ల నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. సదరు సమస్యల పరిష్కారం కొరకు అవసరమైతే తన సహకారం కూడా తీసుకోవచ్చు అన్నారు. పాలకవర్గాలు పట్టింపు లేకుండా ఉంటే పాలనా వ్యవస్థ గాడి తప్పుతుందని గుర్తుంచుకోవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కృషి చేయాలన్నారు. ఇదిలా ఉండగా పంచాయతీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపును అడ్డుకునే విధంగా వ్యవహరించిన పార్టీ వ్యతిరేకులకు తగిన శాస్తి తప్పదని, వచ్చే మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో పార్టీకి వీరి బెడద లేకుండా తగిన ట్రీట్మెంట్ ఇవ్వనున్నామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సన్మాన సభలో మండలంలో కాంగ్రెస్ మద్దతుతో గెలిచిన సర్పంచులు, వార్డు సభ్యులు, ఉప సర్పంచ్ లను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు చిట్టే వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, జిల్లా నాయకులు ఎం ప్రదీప్ రెడ్డి, వాంకుడోత్ కొమ్మాలు, చంటి స్వామి, రసూల్, నరేష్ రెడ్డి, బొల్లికొండ మధు, నూతన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## సి హెచ్ సిని తనిఖీ చేసిన విజిలెన్స్ బృందం

*గూడూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త*



గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిని (సి హెచ్ సి) వరంగల్ ప్రాంతీయ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ బృందం శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసింది. తనిఖీ బృందంలో ఉన్న సిఐ కిషోర్, తహసిల్దార్ వెంకట భాస్కర్ లు ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆహార మెనూను, నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. సంబంధిత రికార్డులు కూడా విజిలెన్స్ అధికారులు పరిశీలించారు.

## గూడూరు హైస్కూల్లో గణిత పోటీలు

*గూడూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త*

గణిత మాంత్రికుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ముందస్తుగా గూడూరు బాలుర హైస్కూల్లో శనివారం గణిత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి గణిత పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. వీరిలో ప్రథమ, ద్వితీయ బహుమతులు గూడూరు బాలుర హైస్కూల్ కు చెందిన తేజవాత్ సిద్దు, గుగులోత్ బాలాజీలు దక్కించుకోగా పొనుగోడు హై స్కూల్ విద్యార్థి బి .భాస్కర్ తృతీయ బహుమతికి ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. వీరికి ఎంఈఓ రవికుమార్ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం హరి శంకర్, గణిత ఫోరం మండల అధ్యక్షుడు గుంటి శ్రీనివాస్, గణిత ఉపాధ్యాయులు బియాక లక్ష్మి ౖ పి ప్రమీల, రాజ్యలక్ష్మి ౖ, రాజేందర్ పాల్గొన్నారు.



## విద్యార్థుల క్షేత్ర పర్యటన ,

*నర్సింహులపేట డిసెంబర్ 20 ప్రభాతవార్త*

మండలంలోని పడమటిగూడెం గ్రామం ప్రాథమికోన్నత పాఠశాల



ప్రధానోపాధ్యాయులు ఎర్ర పూర్ణచందర్ ఆధ్వర్యంలో విద్యార్థులను క్షేత్ర పర్యటనకు శనివారం తీసుకువెళ్లారు. పాఠశాలలో పేరెంట్స్, టీచర్స్ సమావేశం నిర్వహించిన అనంతరం నాలుగవ శనివారం సందర్భంగా "నో బ్యాగ్ డే " కార్యక్రమంను నిర్వహించారు. ఉపాధ్యాయ బృందంతో విద్యార్థులను క్షేత్ర పర్యటనకు తీసుకొని వెళ్లడం జరిగింది. విద్యార్థులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈక్షేత్ర పర్యటన ద్వారా విద్యార్థులలో పాఠ్యాంశంలోని అంశాలు సులువుగా అర్థమయ్యే రీతిలో ఉంటుందని, సృజనాత్మక పెరుగుతుందని పర్యావరణం పట్ల అవగాహన కలుగుతుందని ఈపర్యటన ద్వారా ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం శ్రీనివాసు, మురళీధర్ , శేఖర్, తిరుపతయ్య, వెంకన్న సీఆర్పీలు జక్కిరవి, శేషుకుమార్, నరహరి, వీరన్న, నాగేశ్వర్ రావు, పాఠశాల సిబ్బంది రెహానా, సఫియాబేగం తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ నిర్ణయాలను ఉల్లంఘిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవు

### మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జినుకల రమేష్

*నర్సింహులపేట,డిసెంబర్20 డిసెంబర ప్రభాతవార్త*

పార్టీ నిర్ణయాలను ఉల్లంఘిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జినుకల రమేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీకి మద్దతు తెలపకుండా ఇతర పార్టీలకు మద్దతు ఇచ్చిన వారిపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పి రజనీకాంత్ రెడ్డి, వి రవీందర్ రెడ్డి రెడ్డిలను, రామన్నగూడెం గ్రామానికి చెందిన క రణధీర్ రెడ్డిని కూడా బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. క్రమశిక్షణ చర్యల్లో భాగంగా గ్రామ శాఖ అధ్యక్షుడు రామకృష్ణను మూడు నెలలపాటు అధ్యక్ష పదవిని తొలగిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరు పార్టీ నియమాలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు దర్గునాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహబూబ్ ఖాన్, యువజన నాయకుడు చిర్ర సతీష్, నాయకులు అల్వాల శ్రీనివాస్, వివిధ గ్రామాల నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు..... కాగా బహిష్కరణకు గురైన వారిలో ఇద్దరు నాయకులు మరిపెడ మండల కేంద్రంలో జరిగిన నూతన సర్పంచుల అభినందన సభలో ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ వద్ద స్టేజీపై కనిపించడం విశేషం..



## విద్యార్థులలో సృజనాత్మకశక్తిని పెంపొందించడానికే సైన్స్‌ఫెయిర్

### -పరకాల, వర్ధన్నపేట రేవూరి ప్రకాష్‌రెడ్డి, కేఆర్.నాగరాజు

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 20 ప్రభాతవార్త :*

విద్యార్థులలో సృజనాత్మక శక్తిని పెంపొందించడానికి సైన్స్ ఫెయిర్‌లు దోహదపడతాయని పరకాల ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్ నాగరాజు అన్నారు. పాఠశాల విద్యాశాఖ హనుమకొండ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన జిల్లాస్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన శనివారం హనుమకొండ సెయింట్ పీటర్స్ ఎడ్యూస్కూల్ ఆవరణలో వైభవంగా ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ముగింపు కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్. వి. గిరి రాజ్ గౌడ్ సభాధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా ఇరువురు ఎమ్మెల్యేలు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సైన్స్ ద్వారా రుగ్మతలను, మూఢనమ్మకాలను పారద్రోలాలని కోరారు. సాంకేతిక పరికరాలు అనేకం అందుబాటులోకి రావడంతో విద్యార్థులలో ఆలోచన శక్తి తగ్గి వాటి మీదనే ఆధారపడటం ఎక్కువైందన్నారు. ప్రకృతిని నాశనం చేస్తుండడం వల్లే అనేక రకాలైన అనర్థాలు వస్తున్నాయన్నారు. ఇటీవల హనుమకొండ నగరానికి అకస్మాత్తుగా వచ్చిన వరదలే ఉదాహరణగా చెప్పారు. విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను అభినందించారు. ఉపాధ్యాయుల చేతిలో, పోలీసుల చేతిలో బెత్తం పోయిన కారణంగా విద్యార్థులలో క్రమశిక్షణ తగ్గుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజ్ గౌడ్ మాట్లాడుతూ మూడు రోజులపాటు జిల్లాస్థాయి విద్యా ,వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేసిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. జిల్లాలో ప్రతిభావంతమైన విద్యార్థులు అధిక సంఖ్యలో ఉన్నారన్నారు. చివరగా రాష్ట్రస్థాయికి ఎంపికైన ఇన్స్ ఫైర్ జిల్లా సైన్స్ ఫెయిర్ విజేతలకు శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, కె.ఆర్. నాగరాజులు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస స్వామి, సీఎంఓ బద్దం సుదర్శన్ రెడ్డి, డిసిఇబి కార్యదర్శి రామ్ ధన్, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సదానందం గౌడ్ , సెయింట్ పీటర్స్ విద్యాసంస్థల అధినేత నారాయణరెడ్డి, సెయింట్ పీటర్స్ ఎడ్యూ స్కూల్ ప్రిన్సిపల్ హరిత, ట్రస్మా అధినేత సతీష్, ఎంఈఓ లు నెహ్రూ నాయక్, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 22న ప్రయోగాత్మకంగా మాక్ ఎక్సర్‌సైజ్

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వాటిని సమర్ధవంతంగా ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై ఈనెల 22వ తేదీన జిల్లాలో ప్రయోగాత్మక రీతిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న టేబుల్ టాప్ (మాక్) ఎక్సర్ సైజ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సంబంధిత శాఖల అధికారులను శనివారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. వరదలు, పారిశ్రామిక ప్రమాదాలు, విపత్తులు సంభవించిన సమయాలలో ప్రాణనష్టం, ఆస్తి నష్టం నివారించేందుకు చేపట్టాల్సిన తక్షణ చర్యలపై సన్నద్ధతను పెంపొందించేందుకు వీలుగా జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ(నేషనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ) సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 22న అన్ని జిల్లాలలో మాక్ ఎక్సర్ సైజ్ ను నిర్వహించాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో విపత్తుల నిర్వహణపై చేపట్టనున్న మాక్ ఎక్సర్ సైజ్ కార్యక్రమం ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష జరిపారు. ప్రభుత్వం విపత్తుల నిర్వహణ విషయంలో అప్రమత్తతను పెంపొందించేందుకు ఈ నెల 22న మాక్ ఎక్సర్ సైజ్



నిర్వహించాలని ఆదేశించిందన్నారు. ఇది ప్రయోగాత్మక కార్యక్రమం అయినప్పటికీ పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. విపత్తులు సంభవించినప్పుడు అందుబాటులో ఉండే వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలను అప్రమత్తం చేయడం, లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రదేశాలకు తరలించడం, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం, లోలెవల్ వంతెనలు, కాజ్‌వేల గుండా రాకపోకలను నిషేధించడం, ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు తక్షణ సహాయక చర్యలు చేపట్టడం, అంబులెన్సులు, లైఫ్ బోట్స్, లైఫ్ జాకెట్స్ అందుబాటులో ఉంచడం, రెస్క్యూ టీంలు, మెడికల్ టీంలను ఏర్పాటు చేయడం, ఇతర సహాయక చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాల్సి ఉంటుందన్నారు. తద్వారా ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించేందుకు ఎక్కువగా ఆస్కారం ఉంటుందన్నారు. 22వ తేదీ నాటి మాక్ ఎక్సర్ సైజ్ సందర్భంగా ఈ తరహా అన్ని చర్యలు ప్రయోగాత్మకంగా చేపట్టేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మాక్ ఎక్సర్‌సైజ్ ను నిర్వహించడం వల్ల విపత్తులను ఎదుర్కొనే విషయంలో ఏ మేరకు సన్నద్ధత కలిగి ఉన్నామనే విషయం వెల్లడి అవుతుందని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరి చేసుకునేందుకు, అవసరమైన పరికరాలను సమకూర్చుకునేందుకు అవకాశం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సంబంధిత శాఖల అధికారులు అందరూ మాక్ ఎక్సర్ సైజ్ ను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందని, క్షతగాత్రులకు అత్యవసర వైద్య సేవలు అందించేలా వైద్య బృందాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. విపత్తుల సమయంలో నీటిపారుదల, అగ్నిమాపక, విద్యుత్, రహదారుల, పోలీస్, రెవెన్యూ, వైద్య, పౌరసరఫరాల తదితర శాఖల అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు.



## ఆర్ట్స్ కళాశాలలో మెగావైద్యశిబిరం నిర్వహణ

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 20 ప్రభాతవార్త :**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శనివారం చెవు, ముక్కు, గొంతు సంబంధిత వ్యాధుల పరిశీలనకు మెగా ఆరోగ్య శిబిరాన్ని ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ తీగల ఉదయ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలోని వైద్యబృందం కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, బోధేతర సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. ఈ ఆరోగ్య శిబిరాన్ని కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ శరీరంలో చెవు, ముక్కు, గొంతు అత్యంత కీలకమైన అవయవాలుగా పేర్కొన్నారు. పర్యావరణ కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో ఈ అవయవాలపై ప్రభావం అధికంగా ఉంటుందని తెలిపారు. అందువల్ల ప్రతీఒక్కరు చెవు, ముక్కు, గొంతు ఆరోగ్య పరిరక్షణపై అప్రమత్తంగా ఉండాలని, కాలానుగుణంగా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక సమస్యలను ముందుగానే గుర్తించి నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తీగల ఉదయ్ కుమార్‌రెడ్డి, వైద్య బృందంలోని ఇతర వైద్యులు సమగ్రంగా పరీక్షలు నిర్వహించగా కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం అధికారులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీలత, డాక్టర్ చందర్, వైద్య బృందం చిట్టి, మల్లికార్జున్, శివకుమార్, సునీత, నరేష్ సమన్వయ బాధ్యతలు నిర్వహించారు.

## చెప్పారంటే చేస్తారంతే

**-మాట నిలబెట్టుకున్న రేగొండ 'కొత్త' సర్పంచ్..**

**-బాధ్యతలు చేపట్టకముందే కోతుల బెడదకు చెక్...!**

**-ఎన్నికల హామీ నెరవేర్చి ఆదర్శంగా నిలిచిన సర్పంచ్ మౌనిక-అజయ్...**

**-మాట నిలబెట్టుకున్న నూతన సర్పంచ్ మౌనిక-అజయ్**

**-గెలిచిన 4రోజులకే రంగంలోకి..**

**కోతులను పట్టించిన మహిళా సర్పంచ్**

**రేగొండ, డిసెంబర్ 20, ప్రభాతవార్త**



ఎన్నికల్లో గెలిపిస్తే ఎన్నో పనులు చేస్తామని హామీ ఇచ్చి మరిచిపోతుంటారు కొందరు నేతలు. కానీ ఈ సర్పంచి తన సొంత మేనిఫెస్టోలో తనను సర్పంచిగా గెలిపిస్తే కోతులను పట్టిస్తానని హామీ ఇచ్చి గెలిచిన వెంటనే, బాధ్యతలు చేపట్టక ముందే కోతులను పట్టించి శభాష్ సర్పంచ్ మోనిక అజయ్ అనిపించుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో కొంతకాలంగా కోతుల బెడద గ్రామస్తులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తోంది. పంటల నష్టం, ఇళ్లపై దాడులు, చిన్నారులు, వృద్ధులు, మహిళలపై దాడులు చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో గ్రామానికి చెందిన వారణాసి మోనిక అజయ్ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తూ సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామాన్ని కోతుల బెడద నుంచి విముక్తి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధిగా గెలిస్తే, హామీలు మర్చిపోతారనే విమర్శలు సాధారణమే. రేగొండ గ్రామ సర్పంచ్ మాత్రం గెలిచిన నాలుగు రోజులకే కోతులను పట్టించారు. ఎన్నికలకు ముందు



ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. దీంతో గ్రామ ప్రజలు కొత్త మహిళా సర్పంచ్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. శభాష్ సర్పంచ్ మోనిక అజయ్ అంటూ ముందు ముందు అభివృద్ధి పనులు చేయాలని, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని కోరుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

### రహదారి ప్రమాదాల నివారణకు సమగ్ర

## కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

రహదారి ప్రమాదాల నివారణకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలో పోలీస్, రవాణా, ఆర్టీసీ, వైద్య, విద్యా, సంక్షేమ శాఖలు, ఆర్అండ్‌బి, జాతీయ రహదారులు, మున్సిపల్, పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులతో నిర్వహించిన రహదారి భద్రత జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లాలో జరుగుతున్న రహదారి ప్రమాదాలపై సమీక్ష నిర్వహించి, ప్రమాదాలకు కారణాలు గుర్తించి వాటి నివారణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా బ్లాక్ స్పాట్లను గుర్తించి అవసరమైన ఇంజినీరింగ్



మార్పులు చేపట్టాలని, వేగ నియంత్రణ, హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగాన్ని కఠినంగా అమలు చేయాలని అన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రహదారి భద్రతా కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని సూచించారు. పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు రహదారి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై పోటీలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో గుర్తించిన 10 బ్లాక్ స్పాట్స్ ను పోలీస్, రవాణా, రహదారుల అధికారులు పరిశీలించి ఇంటర్ వెన్షన్స్ తయారు చేయాలని సూచించారు. రహదారులపై సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జనవరి 2026 చేపట్టనున్న రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహణకు శాఖల వారిగా కార్యాచరణ తయారు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎఎస్పీ నరేష్ కుమార్, ఆర్టిఓ సంధాని, ఆర్టీసీ డిఎం ఇందు, ఆర్అండ్‌బి ఈఈ రమేష్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ చల్లా మధుసూదన్, డీఈఓ ముద్రమళ్ల రాజేందర్, జాతీయ రహదారుల డీఈ కిరణ్, ఐఆర్డీ డిఆర్ఎం లక్ష్మణ్, అన్ని శాఖసంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేయూ అంతర్‌కళాశాలల అథ్లెటిక్ మీట్ ముగింపు

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 20 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్సిటీ అంతర్ కళాశాలల అథ్లెటిక్ మీట్ శనివారం కేయూ మైదానంలో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం హాజరై మాట్లాడుతూ మానవ జీవితంలో క్రీడలు తప్పనిసరిగా ఉండాలని, విద్యార్థులు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండి విద్యను అభ్యసించాలని సూచించారు. "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే మాటను మరోసారి గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ తమ రోజువారీ దినచర్యలో వ్యాయామాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు. అనంతరం విజేతలకు



బహుమతులు స్పోర్ట్స్ కార్యదర్శి ఆచార్య వెంకయ్య ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అందజేశారు. ఈ పోటీలలో దాదాపు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడలలో పాల్గొనడానికి వచ్చిన క్రీడాకారులు అందరికీ వసతి సౌకర్యం యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ ఆధ్వర్యంలో కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సోమన్న, డాక్టర్ సునీల్‌రెడ్డి, డాక్టర్ కుమారస్వామితోపాటు క్రీడాకారులు పాల్గొన్నారు.